Regd No. N. 45 M 3813

వెల ఒక అణా

గోలకొండపత్రిక

102840

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమనామ ఆశ్వీయుజశు॥౧౩ (౮-౧౦-౧౯౪౦ ఫ.) సోమవారము సంచిక ౪౫

బర్మారోడ్డు బంధన మోక్షము

ఇంగ్లండుపై జర్మను విమానముల దాడులు [illegible]

జపానురంగమున దూకుటకు అమెరికా సన్నాహాలు

బర్మారోడ్డుబంధనమోక్షము

బ్రిటిషుపార్లమెంటులో ప్రధాని ప్రకటన

అక్టోబరు ౧౮ వ తేదివరకు బర్మారోడ్డుమీదుగా చైనాకు యుద్ధసామగ్రిని పోనీయమని బ్రిటిషువారు జపానుకు ఒప్పందము చేసియుండిరి గదా! ఆతేదితర్వాత ఆఒప్పందమును నరలచేయమని బ్రిటిషుప్రధాని చర్చిలుగారు అక్టోబరు ౯ వ తేదినాడు బ్రిటిషుపార్లమెంటు కామన్సు సభలో ప్రకటించినారు. జపానుచైనాతో వివాదమును పరిష్కారముచేసికొనుటకై చర్చలు సాగించగలదని మాటయిచ్చుటచే ఆట్టిఒప్పందము నిదిలో చేసియుంటిమనియు, కాని జపాను తర్వాత అట్టిచర్యలు సాగించకపోవుటయేగాక, చైనాపై ఆక్రమముగ దాడిచెడిలే ప్రయత్నములను చేయుచున్నదనియు, కాబట్టి తిరిగిఅట్టి ఒప్పందమును చేసేదిలేదనియు, చర్చిలుగారుచెప్పిరి. ఈ విషయంలో బ్రిటిషుపైఖరితో అమెరికా ఏకీభవించుచున్నదనిరి. రష్యావారికిమాత్రబ్రిటిషుపైఖరి తెలి [illegible] చేయబడినదనిచెప్పిరి. బ్రిటిషు ప్రభుత్వపు ఈనిశ్చయము జపానుకుకూడ తెలియజేయబడినది,

తర్వాత హాంగ్ కాంగులో అక్టోబరు ౯ వ తేదినాడే పోలీసులు జపానువారి భవనాలను అనేకములను సోదాచేసిరి.

జపానుకు బ్రిటిషు కొలంబియానుండి లోహములుపోకుండుటకై కెనడావారు బ్రిటిషుసామ్రాజ్యము వెలుపలను, అమెరికా సంయుక్తరాష్ట్రము వెలుపలను ఉండేదేశాలకు లోహములు పోరాదని నిషేధించినారు.

చైనావారే బ్రిటనుకు ౧౮౯౮ లో కవులుపైలియిచ్చిన [illegible] ఇచ్చబడియుండెను. అకాలపరిమితి ౧౦ ఏండ్లకుగాను మొన్నటి అక్టోబరు ౧ వ తేది క్రొత్తగా వ్రాసికొనబడినది. ఇపుడు జపానునౌకలు అదీవిచ్చిన చేరినవి.

అమెరికావారు పిలిప్పైన్సుతప్ప దూరప్రాచ్యములోని ఇతరదేశాలకు గోధుమలు పంపరాదని తమదేశీయులను నిషేధించుట జపానుకు గుటిపెట్టిరయే అనుచున్నారు.

పసిఫికుసముద్రంలో అమెరికా నౌకాబలమును రక్షించుమని నావికులను క్రొత్తగాచేర్చి బలపరచుచున్నారు.

దూరప్రాచ్యములో అమెరికా పౌరులందరిని స్వదేశానికి తిరిగిరావలసినదిగ అమెరికా ప్రభుత్వమువారు కోరినారు. ఈ ప్రకారము ౧౧౦౦౦ మంది తిరిగిరావలసియుందురు.

అమెరికానుండి జపానుకు తిరిగిపోవుచున్న జపానురాయబారి హోరియుచిగారితో కార్డెలుహాలుగారు అక్టోబరు ౯ వ తేదిసంభాషించి జపానుపైఖరివల్లకలిగ ఫలితాలనుగూర్చి హెచ్చరికచేసి, అసంగతిని జపాను ప్రభుత్వమువారికి తెలియజేయవలసిన [illegible] కోరిరి. అమెరికాలో బ్రిటిషురాయబారియగు లోథియన్గారు సెలవుపై స్వదేశానికి తిరిగిపోదలచియుండినను, బర్మారోడ్డు బంధనమోక్షముతర్వాత దూరప్రాచ్యములో యుద్ధము సంభవించవచ్చుననుభయముతో సెలవును మానుకొనినారు.

ఈ సంగతులన్నియు అమెరికా త్వరలో యుద్ధములో దిగనున్నదనుటకు సూచనలుగానున్నవి.

అక్టోబరు ౯ వ తేదినాడు చైనాసర్వసేనాధిపతి మార్షలు చియాంగ్ కేషేకుగారు చెప్పినసందర్భంలో తూర్పుపర్యాయ [illegible] జపాను [illegible] చైనా [illegible] గలదని చెప్పిరి.

రుమేనియానుండి బ్రిటనులనురప్పించుట

రుమేనియాలో బ్రిటిషువారి [illegible] నానావిధములు సాధించుచున్నందువల్ల రుమేనియానుండి బ్రిటిషువారిని స్వదేశానికి తేచిరావలె [illegible] బ్రిటిషుప్రభుత్వమువారు కోరినారు.

ఇక రుమేనియాకును బ్రిటనుకును ఏనిమిషంలో నైనను సంఘర్షణలు కలుగవచ్చునని నియము కలుగుచున్నది. అమెరికా [illegible] యాధనమును రుమేనియాకుచెల్లించరాదని ఆజ్ఞాపించినారు. [illegible]

బాల్టిక్ ప్రాంతాలనుండి బ్రిటనులు రప్పించుట

బాల్టిక్ రాజ్యాలు రష్యఆధీనములో [illegible] అక్కడినుండి [illegible] బ్రిటిషు [illegible] లేవదీయుచున్నారు. ఇందుకు చేసే ఏర్పాట్లలో రష్యాఅధికారులకూడ తోడ్పడుచున్నారు.

విమానాల దాడులు

బ్రిటనుపై జర్మనువిమానాలదాడులు మామూలుగా జరుగుచునేయున్నవి. అక్టోబరు౮వతేదినాటిరాత్రిమాత్రము శీతోష్ణస్థితి సరిగాలేనందువలన జర్మనువిమానాలదాడులు జరుగలేదు. [illegible] కలిగినకష్టములు [illegible] కలుగుచున్నది. [illegible] బ్రిటిషు [illegible] నిర్మాణ [illegible] సెంట్ పాల్ [illegible] బ్రిటనుపై [illegible] జర్మనువిమానాలు [illegible] బ్రిటిషు సముద్రతీరములోని [illegible] బ్రిటిషుతీరమునుండి [illegible]

బ్రిటిషువిమానాలుకూడ జర్మనీపై [illegible] దిన దేశాలపైన [illegible] బాంబులు [illegible] చేయుచున్నవి.

ఆఫ్రికాలో ఇటలీ బ్రిటనుల విమానాలు ఒకరొకరి ప్రదేశాలపైకిపోయి బాంబులువేయుచున్నవి [illegible]

కాంగ్రెసు కార్యాసంఘము

ఈ సభవర్ధాలో అక్టోబరు ౧౧వతేది మధ్యాహ్నం ౨గంటలనుంచి ౫గంటలకు జరిగెను. వైస్రాయితో మహాత్ముడు సంభాషించిన వివరాలను సభవారికి తెలిపి భావికార్యక్రమమునుగూర్చి సభవారిఅభిప్రాయమడిగెను. సభవారుప్రతిపాదన జరుపుటయే తమసమ్మతమనిరి. ఏవిధంగా ప్రత్యక్షచర్య జరుపవలెనను విషయమింకను ఆలోచనలో నున్నది.

హైదరాబాదు సంస్థానములో సత్యాగ్రహముచేయుటకు నలుగురికిమాత్రము గాంధిగారు అనుమతి నిచ్చినారు. [illegible] విడుదల అయినతర్వాత మరలవారే సత్యాగ్రహముచేయవలెనేగాని ఇతరులెవరును సత్యాగ్రహమును ఇప్పట్లోచేయరాదని మహాత్ముడు నిర్ణయించినాడు.

థాయిలాండు కోర్కెను ఫ్రాన్సు నిరాకరించుట

౨౨ రోజుల క్రిందట [illegible] కౌన్సిలులో నిర్ణయించినవిధమున ఇండోచైనా థాయిలాండుల మధ్య సరిహద్దునానుకొని ఇండోచైనాలో పూర్వము థాయిలాండుకు చెందినప్రదేశమును యివ్వవలసినదని థాయిలాండు మంత్రి సెప్టెంబరు ౨౦ వ తేదినాడు ఫ్రాన్సునుకోరెను. అక్టోబరు ౧౨ తేదినాడు థాయిలాండు విమానాలు మొదట [illegible] ఇండోచైనాలో థాయిలాండుకోరిన [illegible] కాని [illegible] ఆకోర్కెను నిరాకరించిరి. [illegible] సముద్రములోనికి థాయిలాండు [illegible] ఇండోచైనా థాయిలాండులమధ్య సరిహద్దు [illegible] చర్చ [illegible] అయితే [illegible] థాయిలాండు [illegible] అక్టోబరు ౫ వ తేది [illegible]

సింగపూరు యుద్ధరేవు

ఇండియాతో ముడిపెట్టబడినది

ఏషియాపటముచూస్తే ఇండియాకు తూర్పుభాగంలో మలయా దేశమున్నది. దానికి [illegible] లోను [illegible] వీటిమధ్యనుండియే ఆస్ట్రేలియా జపానుదేశాలకు పోవలసియుండును. జపానువారు ఇండియాకు వ్యాపారార్థముకాని [illegible] రావలెనంటే యీమలయాదక్షిణాగ్రంగుండే రావలెను. ఇంగ్లీషువారు మలయాదేశాన్ని ఎన్నో యేండ్లక్రిందట తీసికొని తమవశంలో ఉంచుకున్నారు. మలయాదక్షిణపుకొనలో సింగపూరు రేవుపట్టణంగలదు. ఆ రక్షణకై ఇంగ్లీషువారు సింగపూరులో కోటలుకట్టినారు. తోపులుపెట్టినారు, కోటానకోట్లరూపాయిలు వ్యయముచేసి [illegible] సింగపూరు [illegible]

[illegible] ఇంగ్లీషువారి యుద్ధం [illegible] సింగపూరు [illegible] తీసికొనిపోయి దింపినారు.

౧౭౦ఏండ్లనుండి సింగపూరుకున్న ప్రాముఖ్యత ఇండియాతో బాగా సంబంధముకలదిగా చేయబడినది. సింగపూరుకు [illegible] [illegible]

[illegible]

సింగపూరుపోయి దానిప్రాముఖ్యతను ఇంగ్లీషువారికి గ్రహించియుండెను. ఆతడే కోటలు ప్రారంభించి తోపులు ప్రతిష్ఠించియుండెను. సింగపూరులో ఒకపర్వతమున్నది. దానిపైనను తోపులున్నవి.

ఇంగ్లీషు ప్రభుత్వం వారికి మొదట మొదట సింగపూరు ప్రాముఖ్యత అంతగాగోచరించలేదు. అంతవరకు మలయాలో ఉత్తరభాగమందుండే పినాంగు అనేదే వారిముఖ్యంగాఉండెను. కాని రాఫెల్సు దృష్టి బహుదూరదృష్టి. పశ్చిమంలో మాల్టా యేవిధంగా ప్రచండమైనమధ్యధరాసముద్రమందలి ఆధారమో ఆదేవిధంగా సింగపూరు ఉండగలదనితొలుతనేచెప్పినాడు. ఆతడు చెప్పినట్లుగానే రానురాను దానిప్రాముఖ్యత హెచ్చెను. వ్యాపారంలో అది కలకత్తాను గూడామించిపోయెను.

౧౮౪౨ వరకు తూర్పుమహాసముద్రంలో హాంగ్ కాంగ్ అనేచినారేవుపట్టణం ఇంగ్లీషువారికి ముఖ్యంగాఉండెను. కాని అటుతర్వాత సింగపూరే ముఖ్యమయ్యెను. అంతవరకు సింగపూరుపై శ్రద్ధతీసుకోకపోయిరి. ఒక్క యుద్ధనావవచ్చి వుండేపట్నమంతా నాశనమై వుండేది.

అందుచేత ౧౯౨౪లో సింగపూరులో ఫుల్లర్ టన్ అను ఇంగ్లీషువాని పేరుతో కట్టబడి [illegible] సింగపూరు [illegible] యుద్ధనావలు [illegible] తర్వాతయీనాడు సింగపూరులో [illegible] కట్టినారు. చాలా ఓడలు యుద్ధనావలుండవచ్చును. దానివల్ల ఇండియాకు చాలా క్షేమంగానున్నది.

కాంగ్రెసు - సంస్థానములు

స్వరాజ్యము (బ్రిటిషు ఇండియాలో) బాధ్యతాయుత ప్రభుత్వము (సంస్థానములలో)

స్వాతంత్ర్య శంఖారావము భారతదేశమునకు [illegible] సంస్థానప్రజల స్వాతంత్ర్యసమరమువలె అఖిలభారత కాంగ్రెసు [illegible] పరిణామమును [illegible] వచ్చినది. సంస్థానములలో కాంగ్రెసు వారి భావికార్యక్రమము [illegible]

(రచయిత — అఖిలభారత కాంగ్రెసు [illegible] సంస్థానప్రజా [illegible] ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘా [illegible])

శ్రీ డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు

వెల [illegible] అణాలు

దేశోద్ధారక గ్రంథమాల, [illegible]

బ్రిటిషు మంత్రివర్గపు మార్పు

బ్రిటిషు [illegible] చేంబర్లేను గారు రాజీనామా [illegible] ఆ స్థానంలో [illegible] నియమిస్తినారు. ఇందుచేత [illegible]

[illegible] లార్డు [illegible] గారు [illegible] మంత్రి, ఆలివర్ లిట్టిల్ టన్ గారు వాణిజ్యశాఖమంత్రి, ఆంథోని [illegible] గారు [illegible] మంత్రి, మారిసన్ గారు యుద్ధనౌకాశాఖమంత్రి [illegible] [illegible] యుద్ధమంత్రివర్గంలో చేరినారు.

గాంధి మహాత్ముని యుద్ధ ప్రయత్నము

బ్రిటిషు ఆక్షేపణ సరికాదని నిరూపించుట

వైస్రాయిగారితో సంభాషణలనుగూర్చి ప్రకటన

గాంధిమహాత్ముడు పత్రికలకు ఈక్రింది ప్రకటన నిచ్చినారు:—

“వైస్రాయిగారికిని నాకును జరిగినసంభాషణ లు 'భగ్నమైనట్లు' ప్రకటించిన మాలేఖలలో కానియుండు నేను వ్రాసియుండినసంగతులను తెల్పుటకు బహిరంగప్రకటన నొకదానిచేసెదనని చెప్పియుంటిని”.

వైస్రాయిగారినిగూర్చి మహాత్ముని అభిప్రాయము

అట్లుచేయుటకుముందు లిన్లిత్గో ప్రభువుగారిని గురించి కొన్నిమాటలుచెప్పుట అవసరమని నాకు తోచుచున్నది. వారుతొందరపడిక తీరుగుబ్బులేకుండ మనసులోచెప్పవలసినదానినిమాత్రమే మస్తసరిగా చెప్పుదురు. అర్థాంతరములకు అవకాశమిచ్చునట్లు ఎప్పుడునుభాషింపరు, వారిమనసునందున్న అర్థమును కనుగొనవీలుకాని విసమునభాషింపరు ఏమాత్రముగాని ఇష్టములుకాని నిర్ణయములనువారుచాలశాంతముగాను మర్యాదతోను తెలియజేయుదురు. అందువలన ఆసమయమునమనసు ఎట్టికఠినమైన నిర్ణయమునుగాని వినజాలనివిధముగా మనసుకు వారు ఎక్కువ సమాసపరిస్థితిలో మావాదమునువారివలె ఓర్పుతోను ఆదరముతోను వినునట్టిమరియొక వైస్రాయిగాని లేక గొప్పఅధికారిగాని నాకు తెలిసియుండలేదు. వారుఇప్పటికిని చికాకుచెందరు, మర్యాదచేయరు అయినను వారు తమనిర్ణయమును సులువుగా వదలుకొనరు. చర్చనీయవిషయమునుగురించి వారుమనకు తెలియజేయునిర్ణయము ఇదివరకేచేసికొనబడినదైయుండును. అయినను అసంగతినిమనకు తెలియనీయకుండ వారుజాగ్రత్త పడుదురు. కానివారినిర్ణయమును మార్పజాలమనుమాట నిశ్చయింతేము. మనముచెప్పినదానిని వారుగ్రహించరు. తననిర్ణయమే సరియైనదను వారివిశ్వాసము ఆశ్చర్యకరమైనది. పెద్దమనిషితరహాగాగాని మరి ఏవిధముగాగాని ఒడంబడికచేసుకొనుటమంచిదను నమ్మకమువారికిలేనేలేదు, గాంధి ఇర్విన్ ఒడంబడికతర్వాత, అట్టిఒడంబడికలు మరల ఉండరాదని బ్రిటిషువైస్రాయిలు నిశ్చయించుకొనినట్లు ఎల్లప్పుడును నాకనిపించుచుండెను వారుచేయదలచినదంతయు వారుస్వతంత్రముగాజేయవలసినదే. ఇదిగొప్పన్యాయబుద్ధిగాని, లేక అపారమైన ఆత్మవిశ్వాసమునుగాని రక్షణము. ఇప్పటికందస్థముల్లో రెండవదేయనినాకంతంపు. మాయిరు భయిత్తేము ఎంతగొప్పదియగున్నను, మేముభేదించర నిమిత్తులమైతిమి.

“వైస్రాయి గారినిగురించి నాఅభిప్రాయమిట్టిది. వేర్వేరు అభిప్రాయములతో సమాప్తిజెందకుండజేయుటకుపిమ్మటైనను కుదరకు భేదములతో నే సమాప్తి జెందినట్టిసంభాషణలనుగురించి నేనుచెప్పవలసిననాఅభిప్రాయమును చెప్పవలసివచ్చినప్పుడు నాకు కష్టముగనున్నది, నాసూచనను అంగీకరించియుండినచో భారతదేశమునకేగాక ఇంగ్లాండుకుకూడ మేలుగాయుండెడిది.

ఇండియా స్వాతంత్ర్యానికై బ్రిటిషువారు చెప్పేసాకులు

నేను సిమ్లాకు ఒకప్రతినిధిగను, మిత్రునిగను పోయియుంటిని మిత్రునిగపోయినందున నేను బ్రిటిషుప్రభుత్వముయొక్క కొన్నిచర్యలను గూర్చి నాసందేహములనువారికిచెప్పితిని. నామనోవైఖరిని నిర్ణయించుకొనుటకు అసంశయముల నివారణఅవసరమయ్యెను. దృశ్యక్రియలలో ఎద్దానికంటెను ఆమనోవైఖరి నాకుముఖ్యతరము. కాంగ్రెసుసంస్థానాధీశులతోను, ముస్లింలీగుతోను, నిమ్నజాతులతో ఒడంబడికకుదుర్చుకొనకుండుటయే భారతదేశము స్వాతంత్ర్యముపొందుటకు హక్కుగలదని బ్రిటిషువారు గుర్తించుటకు ఆటంకమని వైస్రాయిగారును, ఆటుపిమ్మట సెక్రిటరీ ఆఫ్ స్టేట్ గారును చెప్పుట కాంగ్రెసుకును భారతీయులకును అన్యాయమని నాకు తోచినది.

“ఈముగ్గురును తెగలక్షేమమునకో లేకవులక్షేమమునకో ప్రతినిధులనియు, కాంగ్రెసు ఏఒక్క తెగకుగాని ప్రతినిధికాక భారతదేశమునకంతటికిని ప్రతినిధిగానుండ యత్నించుచున్న శుద్ధజాతీయ సంస్థయనియు నేను వైస్రాయి గారికి చెప్పితిని. కాబట్టిసాధ్యమైనంత ఎక్కువమందికి ఓటుహక్కునిచ్చినతర్వాత, వారలచేఎన్నుకొనబడు జాతీయపరిషత్తుయొక్క నిర్ణయమునకది బద్ధమైయుండగలదని కాంగ్రెసుఎపుడుగాని చెప్పుచున్నది. ముసల్మానుల ప్రత్యేకములైనహక్కు మట్టుకు ముసల్మానులలో ఓటుహక్కుగల ప్రజలప్రత్యేకపు ఓటుకుకట్టుబడియుండుటయే తనయుద్దేశ్యమనికూడ కాంగ్రెసుచెప్పెను. కాబట్టి కాంగ్రెసువల్ల బాధలుకాకుండ ముసల్మానుల హక్కులనురక్షించుట అవసరమనుట తప్పు.

సంస్థానాధీసులు

“ఇక్కడ అనుకూలను ఇదేవర్ణిందను. నేటిసంస్థానాధీసులు బ్రిటిషువారి అవసరములకై బ్రిటిషుప్రభుత్వమువారుచేసిన సృష్టియే బ్రిటిషు ప్రభుత్వమువారు ప్రత్యేకసంధులవల్ల వచ్చినవిధులకు బద్ధులను వాదమునకుసమాధానముగనే వారలను లెక్కచేయవలదని కాంగ్రెసు బ్రిటిషు ప్రభుత్వమునుకోరుటలేదనిచెప్పితిని భారతదేశాభివృద్ధిని రికట్టుటకు వారలను ఉపయోగింపరాదనుమాత్రమే అభిప్రాయము కాంగ్రెసువారలతోనొక ఒడంబడికనుకుదుర్చుకొనగలదనితలచుట ఏమాత్రముసరికాదు. సంస్థానాధీశులు తమకిష్టమున్నను కాంగ్రెసుతో ఏఒడంబడికనుగాని చేసుకొనుటకు ఇతరపక్షములవలె స్వతంత్రులుగారు. మరియు ఆ సంధులు సంస్థానాధీశులను రక్షించువిధిని బ్రిటిషుప్రభుత్వమునకిచ్చుచున్నను, ఆదేవిధముగనే ప్రజలహక్కులను కాపాడువిధినికూడ ఇచ్చుచున్నవి అయినను బ్రిటిషువారు కేవలముప్రజలపక్షమున సంస్థానాధీశులపనిలో చాలఅరుదుగా జోలిపెట్టుకొనినట్లుసమృద్ధిగా నిదర్శనములు చూపింపబడినవి. వారుసంధులలో విధింపబడినంత దూరముప్రజలహక్కువిషయమైజాగ్రత్తగలవారైయుండినచో, ప్రజలస్థితినేటియంతవిషాదకరముగనుండియుండకపోయెడిది. వారలు తాముచేసినకొన్నసంధులనుసరిగా పాటించినచో, సంస్థానాలలో ప్రజలుబ్రిటిషుయిండియాలోకంటె ఎక్కువఅభివృద్ధిపొందియుండెడివారు. ఈవిశ్వాతిక్రమణమునకు నేను గట్టిఉదాహరణలను కొన్నింటినిచూపించియున్నాను.

నిమ్నజాతులు

“చర్చలోనికి నిమ్నజాతులనీడ్చుటవల్ల బ్రిటిషుప్రభుత్వమువారి వాదములలో అసత్యము ద్విగుణీకృతమైనది. ఈజాతులవారు కాంగ్రెసువారి ప్రత్యేకాదరణమునకు పాత్రులనియు, వీరిక్షేమమును బ్రిటిషుప్రభుత్వమువారికంటె కూడ కాంగ్రెసువారే బాగుగారక్షింపగలరనియువారికి తెలియనిదిగాదు. అదిగాక సవర్ణహిందువులలో చెన్నివర్ణములుకలవో, నిమ్నజాతులలో కూడ నన్నివర్ణభేదములుకలవు తమలోకలఅసంఖ్యాకవర్ణములఅభిప్రాయమును ఒక్క నిమ్నజాతితెగ ప్రతినిధి యెవ్వడును ప్రకటింపజాలడు.

బ్రిటిషుఅధికారుల ప్రకృతి

“బ్రిటిషువారివాదమునకు నేను గావించిన వ్యాఖ్యానమునందు దోషమేమైన యున్నదా యని తెలిసికొనుటకు నేను వైస్రాయిగారి దర్శనము కోరియుంటిని. నేనుచేసిన ప్రశ్నలకు సంతృప్తికరమగు ప్రత్యుత్తరమేమియు లభించియుండలేదు. వారు వైస్రాయిగారుచర్చలోనికి దిగుటకు యిష్టములేనివారలనుట నేను కటువపదజాలను. ఈవిషయము చర్చనీయముకాదనియు, బ్రిటిషుప్రభుత్వవిధానమును సమర్థించవలసినది యు తలచుటమాత్రకి సంపూర్ణాధికారముండెను.

ప్రస్తుతకర్తవ్యము

“బ్రిటిషుఅధికారబృందమునందు బిగింపుభావము మిక్కుటముగానున్నది. దీనివలననే, వారికిబలముకలుగుచున్నది. దీనివలననే వారు ప్రజాభిప్రాయమును, నిజస్థితులను ఎరుగజాలకున్నారు. నిష్కపటముగామాటలాడుట వారికి యిష్టములేదు. చిక్కుకలిగించువాదములోనికి ప్రవేశింప వారునిరాకరింతురు, మనము యిష్టమువచ్చినట్లుతలపవచ్చును. కాని వారు మాత్రము తమపట్టువదలరు. “స్టీల్ ఫ్రేము”(ఉక్కు చట్రము) అనిప్రసిద్ధినొందినమాటకిదియే అర్థమని నేనూహింతును. నాకుమాత్రము ఈపద్ధతియెంతమాత్రమురుచింపదు. మిత్రులు హెచ్చరించుచునేయుండినను చిరింపులను ఉక్కుగోడను నేదించి, నిజములయుట బెట్టగలనని ఆశించియుంటిని. కాని సామ్రాజ్యకాంక్షులగు బ్రిటిషువారు తమజీనుపై స్థిరముగాపాతుకొనిపోయినారు ఐనను, నేనుఓటమి నంగీకరింపను. కాంగ్రెసువారుగాని, మరేపక్షమువారుగాని ఒడంబడికను తయారుచేయలేకపోవుట భారతస్వాతంత్ర్యమునకు ఆటంకముకాదనుసత్యమును బ్రిటిషుప్రజలచేత ఒప్పించుటకు నేనుప్రయత్నింపవలెను ఇట్టి ఒడంబడికను ప్రస్తుతపరిస్థితులలో తయారుచేయుట దుర్ఘటము. భారతదేశముయెడల సరియైనకార్యముచేయుటకు బ్రిటిషువారు యిష్టపడకపోవుటయే భారతస్వాతంత్ర్యమునకు ఆటంకముగాని ఒడంబడికతయారుచేయలేకపోవుటకాదని బ్రిటిషువారిచేనేనుఒప్పింప ప్రయత్నింపవలెను.

యుద్ధవిధానము

భారతదేశమును స్వతంత్రదేశముగా పరిగణింపజాలనందుకు బ్రిటిషువారు చెప్పుకారణములు నిజముకావని చెప్పుటమాత్రమేగాక యుద్ధనిర్వహణ కార్యక్రమమునందు చేయబడుచున్న కొన్ని ఆవకతవకపనులనుగూడ నేను వైస్రాయి ప్రతినిధి కరుకపరచితిని. యుద్ధమునకు విరాళములు పుచ్చుకొనుటలో నిర్బంధము పనికిరాదనువిషయమై యిరువురము ఏకీభవించితిమి ఎవరికయిన యిబ్బంది కలుగజేయబడినట్లు తెలిపినచో అట్టివానిని తానుపరీక్షించుటకు వారు వాగ్దానముచేసియున్నారు. ఇతరకష్టములనుగూడ విచారింప వారువాగ్దానముచేసియున్నారు. దురుద్దేశ్యములకు తావులేకుండచేయుట నాయుద్దేశ్యమైయుండెను పోరాడవలసినచో బాగుగా నిర్వచింపబడినసమస్యలమీదను, ద్వేషభావములేకయు పోరాడుట నాఉద్దేశ్యమైయుండెను. నేనుపోరాటము ప్రారంభించుచో ఆపోరాటము ధర్మమగుటచే, బ్రిటిషువారుమాత్రమేగాక, ప్రపంచమునందలి దేశములన్నియు ఆధర్మమునుగ్రహింపవలెననియు, అట్లువారుగ్రహించుచో భారతదేశమునకు యిప్పటికంటెయెక్కువ స్వాతంత్ర్యమునొసగి ప్రసాదింపబడునను ఆశతో నేను పోరాటము ప్రారంభింపగోరుచున్నాను. అధికారము కాంగ్రెసువారి హస్తగతముకాకపోవుటచేత కాంగ్రెసువారు పోరాడుచున్నారనుభావమును తొలగించుటకై భారతదేశములో నెవ్వరిక్షేమమునకును భంగముకలిగించి, అధికారలేకము వహించుటకు ఉద్దేశ్యము కాంగ్రెసువారికిలేదని నేను వైస్రాయిగారికి స్పష్టముగా తెలిపితిని, కాంగ్రెసుదేశమంతటికిని అధికారము కోరుచున్నదని నేనుచెప్పితిని ఈకారణముచేత, వివిధపక్షముల ప్రతినిధులతోకూడిన మంత్రివర్గము చేర్పరచుచో కాంగ్రెసునుండి ప్రతిఘటనయుండదని నేనుచెప్పితిని. యుద్ధప్రయత్నమునకు సంబంధించినంతవరకు ప్రభుత్వయంత్రము సామ్రాజ్యలాభమునకు తోడ్పడవలసినంతకాలము కాంగ్రెసువారు ప్రతిపక్షవర్గమునందుండుటతో సంతృప్తిజెందెదరని నేనుస్పష్టముగా చెప్పితిని ప్రస్తుతసమస్య స్వాతంత్ర్య సమస్యకాదు ప్రస్తుతసమస్యజీవించుహక్కుకొరకు, అనగా అనుకొన్నదానిని నిర్భయముగాచేయుటకొరకు ఇంకను స్పష్టముగా చెప్పవలసినచో వాక్స్వాతంత్ర్యముకొరకు ఒక్క కాంగ్రెసు కొరకుమాత్రమే గాక అందరికిని ఈహక్కు కావలెనని కాంగ్రెసువారు కోరుచున్నారు. సంపూర్ణముగా నైర్మల్యరాహిత్యము ఉండవలెనని నియమముమాత్రముకలదు ఈ షరతువలన అన్నియిబ్బందులు యొకరిచే కల్పింపబడినను సరే, తొలగునని నాఅభిప్రాయము”

బాబేఘురి గోండ్లపై కాల్పులు

ఆంధ్రమహాసభ కార్యకారిణీసభ సమావేశము

తేది-౯-౧౦-౧౯౪౦ఫస్లీ శుక్రవారముసాయంత్రము ౩గంటలకు పైసమావేశముప్రారంభమై సాధారణసభాచర్యజరిగి, లెక్కలు మొదలగునవి అంగీకరించినపిదప ఈక్రిందితీర్మానములు తీర్మానింపబడెను.—

౧ బాబేఘురీ (ఆసిఫాబాద)లో గోండ్లవారికిని ప్రభుత్వాధికారులకునుకలిగిన దుర్ఘటనల సందర్భమున వెలువడిన ప్రభుత్వ ప్రకటనలను (కమ్యూనిక్) ఇతరబాధ్యతగల కార్యకర్తలు పత్రికలో ప్రకటించినవిషయములను ఈసభవారు శ్రద్ధతోగమనించిరి. అటవీజాతివారును, న్యాయశాస్త్రములు తెలియక అతిఅమాయకస్థితిలోనున్న వారును. అయినగోండులపై ఇంతప్రతీకారచర్య లు తీసికొనవలసిన అవసరము ప్రభుత్వోద్యోగులకెందుకుకలిగెనో దురూహ్యము. ఈదుర్ఘటనల సందర్భమున ప్రభుత్వమువారు తెలిపిన మృతినొందినవారి యొక్కయు, గాయపడినవారి యొక్కయు సంఖ్యలకును పత్రికావార్తలవలన తెలియువాటికిని అత్యంతవ్యత్యాసమున్నది. దీనియథార్థమేమి? కాల్పులవంటిదారుణచర్యలు గైకొనవలసినఅవసరముండినదా? అవసరముండినచో దాని ఉపయోగమును అవసరమున్నంతవరకే వినియోగింపబడెనా? ఇట్టివిషయములన్నింటిని ఒకనిష్పక్షపాతకమిషన్ ద్వారా బహిరంగవిచారణ చేయించుట అవసరమని ఈసభవారు ప్రభుత్వమువారికి తెలుపుచున్నారు.

ఇట్టిపరిస్థితి పంజాబులో ఖాక్సారు ఉద్యమ సందర్భమున సంభవిల్లినప్పుడు ఇట్లువిచారణ చేయనైనది. అంతేకాక ఉస్మానియా విశ్వవిద్యాలయవిద్యార్థులకును రైల్వే వారికిని ఘటించిన విషమపరిస్థితులను బాబేఘురీకన్న తక్కువఘోరమైనవిగానున్నప్పటికిని మన ప్రభుత్వము గారు కమీషను ఏర్పాటుచేయించుపద్ధతిని బాబేఘురీ గోండ్లదుర్ఘటనలనుగురించి అవలంబించుట లేకయులకు తృప్తికలిగించగలదని ఈసభవారు ప్రభుత్వమువారికి తెల్పుచున్నారు.

౨. స్థాయిసంఘసమావేశము వరంగల్లులో జరుపుటకునిశ్చయింపబడిన తేది మొదలగువిషయములనుగూర్చి అక్కడిప్రముఖులతో సంప్రతించి నిర్ణయించుటకు కార్యదర్శిగారికి అధికారమియ్యబడినది.

బాల్యవివాహనిషేధ బిల్లుశాసనమునకు అనుకూలముగా అంగీకరింపబడిన మల్కాపురంమహాసభతీర్మానముప్రకారము జిల్లా, తాలూకా సంఘములు శాసనసభవారుపంపినప్రశ్నావళికి సమాధానములుపంపినవి సనాతనులుచేయుచున్న దిశానమున జనసామాన్యము యొక్క సంతకములు, మహాజర్లు, సిద్ధముచేయించి పంపించు ఏర్పాట్లు చేయవలెనని కొందరు కోరుచున్న లేఖలపై ఆలోచింపబడినది. అట్టి విధానమును స్థాయిసంఘపక్షమునఅవలంభించుట అసమంజసమని ఈ సభవారు ప్రకటించుచున్నారు.

ఫ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

దీపావళి తగ్గింపులు

ఒకటి, రెండు, మూడు తరగతుల రిటర్న్ టిక్కెట్లు

19 నుండి 31 అక్టోబరు 1940 వరకు (రెండుగోజులు కలుపుకొని)యియ్యబడును. యీరెండు ప్రాంతలతో లోకల్ గాను త్రూగాను యియ్యబడును.

1, 2 తరగతులు	ఒకప్రయాణమునారికి 1 1/3 వంతు
3 వ తరగతి	ఒకప్రయాణమునకు 1 1/2 వంతు

కాని యీక్రింది కనిష్ఠము ధారలకు తగ్గింపు టిక్కెట్లు తక్కువగానుండవలయును.

ఒకటవ తరగతి	16	13	0
రెండవతరగతి	8	7	0
మూడవతరగతి	2	12	0

స్వదేశమునకైనను రెండుప్రయాణములకు కనీసము [illegible] వగాయున్న యెడల రెండుప్రయాణములు [illegible]

యీతగ్గింపు రిటర్న్ టిక్కెట్లు తిరుగుప్రయాణమును 10 - [illegible] 1940 తేది అర్ధరాత్రిలోగా పూర్తిచేసికొనుట కుపయోగపడును.

యితరవివరములకు,

చీఫ్ కమర్షియల్ మేనేజరు

ముఖం ఎప్పుడూ కళకళలాడుతూ ఉండాలంటే

“డాక్టరు మహాంబ్స్ నైట్ పిల్సు” వాడండి.

ధనవంతులు ధనహీనులు ఆడవారు మగవారు, పిల్లలు, పెద్దలు అంతా కూడా ఎప్పుడూ శక్తివంతంగా ఉండాలనే కోరుకుంటారు. మీరు సంసార సుఖమును సంపూర్ణముగా అనుభవించి, ఆరోగ్యవంతులగు సంతానమును పొందజాలమని అనుమానముకల్గివుంటే అమోఘంగా పనిచేసే “డా మహాంబ్స్ నైట్ పిల్సు”గావలెను, ఒకపెట్టెలో ౧౨౦ మాత్రలుంటాయి ఒక్క మాత్రాడే ఏవయసువారికైనా నవయౌవన జీవితం యొక్క సంపూర్ణానందాన్నిఇస్తుంది. “డాక్టరు మహాంబ్స్ నైట్ పిల్సు” నేడు ఒక పెట్టె కొనండి—మీ సంసార జీవితాన్ని ఎంత ఆనందంగా అనుభవిస్తున్నారో మీరే గమనించండి

వెల పెట్టెంకి రూ ౧|- పోస్టేజ అ॥ 9. అందరు పెద్ద వ్యాపారులదగ్గర దొరకును.

ఏజంట్లు.—సయ్యద్ అబ్దుల్ రజాక్ అండుకో మ. ఘ. వ. నిజాం కెమిస్టులు.

చార్కమాన్—హైదరాబాదు (దక్కన్)

A probucts of MAHAMBS REMEDIES LTD, P O- Box 954, Bombay.

సంస్కర్తల మోసముకాదు ?

సనాతనుల మోసము

౩౦-౯-౪౦ వ నాటి "దివ్యవాణి" ౫౧వ సంచికలో "సంస్కర్తల మోసము" అను శీర్షిక గల వ్యాసమును చదువగా నాకత్యాశ్చర్యము గలిగినది "అత్తెచ్చినఅరు నెలలకు కోడలికంటనీరు అన్నట్లు" ౧౫-౭-౪౦ నాడు ప్రకటించిన వ్యాసమునకు మా గ్రామం సనాతన సభాధ్యక్షులవారిఖండన దానికి ప్రతిఖండన జవాబు నేమ్వ్రాసినదిన ర్యమురదావుపర నగఅవని సమర్థించుచుండ, శ్రీ చిదిరె లక్ష్మణశర్మ (ఆందోల్)గారు తామేదియు సమర్థింపక ప్రతిదానిని పాఠకులకే వదలియున్నారు. మా గ్రామంసనాతనసభ కార్యవర్గ ఎన్నికలు పొందలేనవి నిరాధారములైనట్లు ఇది వరకు కొంతలోనంత నిదర్శములను చూపించినాను. కాని పాఠకులుగ్రహించుటకై ఆందోల్ విషయమును కొద్దిగా తెలుపుచున్నాను. ఆందోల్ గ్రామములో మహమ్మదీయులు హిందువులు మొదలగువారిజనసంఖ్య సుమారు (౫౦౦౦). సభ సమావేశస్థలము శ్రీరామదేవాలయము. దీనినిబట్టి సభకు రెండువేల ప్రజలువచ్చినట్లు నిజానిజముల ను ఆలోచించిన ఒకవేయిమందైనక్కడ జనసంఖ్యజమలు కూర్చుండుటకు శిఖరముగూడ ఉపయోగింపవలసివచ్చుండా! దీనివిమర్శన పాఠకులకే వదలుచున్నాను. నేను సమావేశమునకు పోకపోయినను, మా గ్రామంవారు నిజముచెప్పరా? ఇంతేలక్షణములు కోడలు తెలుపును.

ఇట్లు
పట్లూరినారాయణ.
జోగిపేట, మెదకుజిల్లా,
విక్రమ భాద్రపద ౭ ౧౫.

—

చగన్ లాల్ నారాయణజీ
అత్తరు వ్యాపారులు.
ఉస్మానుబజారు హైదరాబాదు.

మావద్ద అన్నివిధములైన స్వదేశ అత్తరు తైలములు అగరుబత్తీలు, కుంకుమపువ్వు, చాయపత్తీలు, జర్ద మొదలగునవి అమ్మబడును.

చెన్నూరులో మొదటిసారి స్త్రీలసభ

బాల్యవివాహ నిషేధ చిత్తుశాసనము ఆమోదింపబడెను

(గోలకొండ విలేఖరి)

చెన్నూరు, అజూరు ౧

యువకులైన కార్యకర్తలు గోదావరీ వాచనాలయమున తొమ్మిదిరోజులు వైభవోపేతముగా గణేశోత్సవముజరిపిరి. ప్రతిరోజూ రాత్రిపదిఘంటలవరకు భజన హరికథలుజరుగుచుండెను అయినను వారుతలచుకొనినంతగంభీరముగా కార్యక్రమము జరుగలేదు. రెండువాగ్వాదసభలు శ్రీ వెల్దుర్తి మాణిక్యరావుగారి అధ్యక్షతన జరిగెను. ఇందు యువకులు చూపినయుత్సాహము భావియభివృద్ధి కిసూచకము.

స్త్రీలసభ

చివరనాడు సాయంత్రము శ్రీమతి వెల్దుర్తి విమలాదేవిగారి అధ్యక్షతన స్త్రీలసభసమావేశపరుపబడెను. గ్రంథాలయ భవనమంతయు పుర స్త్రీలతో క్రిక్కిరిసియుండెను. నిర్మల సుశీల శాంతాకుమారికలమంగళగీతముతో సభాచర్య ప్రారంభింపబడెను. శ్రీమతికమలాదేవి కుమార్ గారు ఆరోగ్యము, విద్యయొక్క ప్రాముఖ్యతను తెలుపుచుసాధ్యమైనంతవరకు ప్రభుత్వశాఖలతో లాభముపొందుచుండవలెనని సెలవిచ్చిరి. అధ్యక్షురాలుగారు సమావేశముల ప్రాముఖ్యతను తెలుపుచు హిందూసమాజమునందు స్త్రీలకుకల ఇబ్బందులను తెలియపరుచుచు వీటినినీతితోగాక శాసనముద్వారా పోగొట్టుకొనవలెననియు, ఉల్లంఘించవలసిన శాసనములుకొన్నియున్నంత మాత్రమున అసలు శాసనములే అవసరములేదనుట అవివేకమనియు, మద్యపానము నిర్మూలించుటకు శాసనమెంతయవసరమో బాల్యవివాహమును అరికట్టుటకును అంతయేఅవసరమనియు, నొక్కిచెప్పుచు శ్రీ (శ్రీ)మాన్ నర్సింగరావుగారి బాల్యవివాహనిషేధ చిత్తుశాసనమునకు కూలాభిప్రాయ మొసంగవలెనని ప్రార్థించిరి. కరతాళధ్వనులద్వారా సభికురాండ్రు ఆమోదమును తెలుపుటతో సభాచర్యముగిసెను.

—

ఖమ్మంమెట్టు వర్తక సంఘము

వార్షిక సమావేశములు

ఈ భాద్రపద ౨౧౨౮, ౩౦ లు (౩౦-౯-౪౦, ౧-౧౦-౪౦) జెనిశెట్టి గోపయ్యగారి కోడ్డీలో సంఘాస్యక్షులు అనుల పూర్ణానందుగారి అధ్యక్షతను వార్షికమహాజనసభ, సమావేశములు జరుగును

మొదటిరోజు సభ్యులఫోటో, అల్పాహారవిందుల ర్వాత విద్యార్థుల నైవప్రార్థనతో సాయంత్రం ౫౦౫-౩౦కు కార్యక్రమము మొదలయినది. సంఘకార్యదర్శి ప్రథమవార్షిక నివేదిక వినిపించినతరువాత, సంఘప్రముఖసభ్యులు పలువురు సంఘము చేసినపనిని, చేయవలసిన పనినిగురించి మాట్లాడి, వర్తకులందరు సభ్యులుగా చేరి సహకారముచేయవలెనని హెచ్చరించిరి. అధ్యక్షులసంభాషణముతో నాటికార్యక్రమము ముగిసినది.

రెండవదినము మహాజనసభ సాధారణ సమావేశము సాయంత్రం ౬-౩౦నుండి జరిగి, సంఘసంబంధములయిన తీర్మానములు కొన్ని జరిగిన తరువాత క్రొత్తసంవత్సరమునకు కార్యనిర్వాహకసంఘము ఈ క్రింది విధముగా ఎన్నుకొనబడినది.

అధ్యక్షులు- అనుల పూర్ణానందంగారు,
ఉపాధ్యక్షులు- మద్ది పిచ్చయ్యగారు,
కార్యదర్శి- సోముల వాసుదేవరావుగారు,
మరి ౧౧మంది సాధారణసభ్యులు.

—

వరంగల్లుజిల్లా ఆంధ్ర గ్రంథాలయములు

౧౭-౧౮ అక్టోబరు ౧౯౪౦ అజూరు ౧౫-౨౩-౧౩౫౦ ఫసలి గురు, శుక్రవారములయందు శ్రీ రావాడ సత్యనారాయణగారి అధ్యక్ష్యమున జరుగనున్న హనుమకొండయందు శ్రీరాజరాజనరేంద్రాంధ్ర భాషానిలయ "వార్షికోత్సవమును వరంగల్లుజిల్లాయందుగల అన్ని ప్రాంతముల గ్రంథాలయములవారును సమావేశమై యిదివరకు జరిగిన ముందుజరుగనున్న గ్రంథాలయాభివృద్ధులనుగురించి విమర్శించుట అవసరమని హెచ్చరిక చేయుచున్నాను.

పండిత రామానుజస్వామి
నిజాం-ఆం-సం-కార్యదర్శి

—

ఖద్దరుకు హెచ్చు ధరలు

ముఖ్య- ఖద్దరు వస్త్రాలయంపేరుతో వస్త్రాలయములు స్థాపించిదారిద్ర్యము పారదోలుతామనికంకణము కట్టినవారే ఖద్దరుబట్టలకు విపరీతమైనధరలు చెప్పి మోసముచేయుచున్నారు. సామ్యసరప్రజనుండి లాగుచున్నారు వడికి నేసిన బట్టలు పద్మశాలీలు ఇచ్చినధరలుపోగ తమకు వ్యయంఅవుడబ్బుకలుపుకొని విక్రయంచేయవలసిన బాధ్యతవీరికిపుండవలెను కానివారుఅట్లుచేయక కోమటి సాహుకార్లవ్యాప్తి అవలంబించుచున్నారు ఈతీరువిపరీతమైన లాభాలుకొట్టుచున్నారు. ఇది చాలఅన్యాయము పద్మశాలీలు యిచ్చేధరలకు మీరు రు ౧కి నాల్గుఅణాలు, ఆరుఅణాలుకూడపెరపెంచుచున్నారు ప్రచారములే యిట్లుద్రవ్యాపేక్షవహించి ఖద్దరుకుమోసముచేయుట ఆలోచనలేదనుటకు సంశయములేదు. ఖద్దరునేధరించిండి ఖద్దరునుంచి దారిద్ర్యముపోవును, ఖద్దరువట్టడమునుంచి బీద ప్రజలకు లాభముకలుగగలదని మీదికి అనడం బాల్యవివాహమునుగురించి సనాతనుల మొరలతీరుగావున్నది. దరిద్రులులాభాలు పొందడములేదు కాని ధనవంతులగు ఖద్దరువస్త్రాలయాధికారులే లాభాలుపొందుచున్నారు. మహాత్ముడు ఖద్దరువిషయం అనేకవత్సరములు శ్రమపడిచేయుప్రయత్నమంతా వీరునాశనముచేయుచున్నారు. పద్మశాలీలఆహారపాటువారే వస్త్రాలయములుపెట్టిచౌకధరలకుఖద్దరు విక్రయశాలలు ఏర్పాటుచేసిన ఇట్టిఅన్యాయం జరుగదని మాఅభిప్రాయం నైజాంయిలాకా జగత్యాలలో సభజరిపి పద్మశాలీలు ఇందువిషయం ఏమిఏర్పాట్లుగాని జర్పకపోవడం చాలవిచారంగా యున్నది. ఇకనైన పద్మశాలీనాయకులు తగుశ్రద్ధవహించి ప్రతిపెద్దగ్రామములలో తాముకస్త్రాలయములు ఏర్పాట్లుచేసి చౌకధరలకుఖద్దరు విక్రయంచేయించగలరనిమామనవి. వరంగల్ హన్మకొండలలో ఖద్దరు దుకాణంవారివద్ద ఎక్కువధరలువున్నావి నేనుస్వయముగా ఖద్దరువిక్రయమునుగురించి వీరవద్దకివెళ్లిధరలు తెలుసుకోగారు. ౧కి నాల్గుఅణాలు, ఆరుఅణాలు యెక్కువగాలు చెప్పినారు. హన్మకొండ శంకరుసా బట్టలవర్తకునివద్దకూడకొన్ని ఖద్దరుబట్టలు వారికుకోణములో వుండుటచే అందులోతీసుకున్నాను. ఖద్దరువస్త్రాలయంధరకుచాలాతేడాఅగుపడ్డది. ఇకనైన ఖద్దరువస్త్రాలయంవారు మోసముచేయక ఖద్దరు ప్రతిజ్ఞనుకాపాడగలరన్నిప్రార్థన ౧౦౦౦ దుకాణంవారు ప్రకంసనీయులు. వారికివావందనములు.ఖద్దరువాళ్లు వ్వడులాభంపొందక ప్రజలకువిక్రయం చేయించేయేర్పాట్లుచేయగలరని ఆశించుచున్నాను.

దిll ౮౯-౧౦-౧౯౪౦

వెంకట రామనర్సయ్య గుమాస్తా,
వరంగల్, కొత్తగూడెంగ్రామము

లక్ష్మణరాయ పరిశోధక మండలి

ప్రాచీన ఆంధ్రవిజ్ఞాన పరిశీలనకై కృషిసలుపుచున్న "లక్ష్మణరాయ పరిశోధకమండలి"వారు కొన్ని వ్రాతలిఖిత తాళిపత్రగ్రంథములను శాసనములకు నాణెములనుసేకరించి "శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయమున భద్రపరచియుంచినారు. ఉత్సాహముతో పనిచేసిన యీమండలి కొంతకాలమునుండి స్తంభించినది. కాని ఉత్సాహవంతులగు కొందరి ప్రోత్సాహముచే తిరిగి పనిప్రారంభించినది, యిదివరకు సంతోషవారం శ్రీసురవరం ప్రతాపరెడ్డి, శిరోమణి రంగాచార్యులు, బిరుదు వెంకటశేషయ్య, వేది. రామానుజస్వామి, ఆదిరాజు వీరభద్రరావుగార్లు ౪-౧౦-౪౦ తేది మధ్యాహ్నము ౧౧ గంటలనుండి ౩ వరకు యీమండలిచే సంగ్రహింపబడిన గ్రంథములను పరిశీలించి ముద్రితాముద్రితగ్రంథములను వేరుపరచి సురక్షితముగా నున్నవాటిని భద్రపరచిరి. ఈసందర్భమున శ్రీ ఆచార్య రావాడ సత్యనారాయణగారుమూడాళ్ళపట్నండి శ్రీ వీరభద్రరావుగారివద్దనున్న ఆముద్రితగ్రంథములను పరిశీలించవలసియున్నది అదియుపూర్తిఆయినపిమ్మట ముందుముందు మండలి ఏమిచేయవలసినదియు చెప్పడికాగలదు ముఖ్యముగా ఆంధ్రవిజ్ఞానమును పరిశీలించుటయు పెంపొందింపచేయుటయు ప్రధానాంశములుగాన"లక్ష్మణరాయ పరిశోధకమండలి"స్థిరముగా శాశ్వతముగా పనిచేయుటయనునది ప్రముఖుల అభిమానముపై నాధారపడియున్నది. నైజామాంధ్రులలో కవులేలేరనియు ఏ ఒకరిద్దరో యుండినవారు బ్రిటిషుభాగములోనివారేయనియు బయలుదేరిన అలజడికి "గోలకొండ కవులసంచిక" ద్వారా సమాధానమొసంగినట్లుగా యీ లక్ష్మణరాయ పరిశోధనమండలి పునరుద్ధరణద్వారా తత్సమితిసభ్యులసమగ్రాంధ్రపోషణమునకేగాక యీవద్వారతమువకును "జాతీయవిజ్ఞానవిమర్శనము" నుదివ్యతేజమొసంగెదరని నమ్ముచున్నాను.

పండిత రామానుజస్వామి
నిజాంరాష్ట్రఆంధ్రగ్రంథాలయ
సంఘకార్యదర్శి.

—

హత్యా నేరస్థుడు పారిపోవుట

[స్వ. వి.]

జనగామ అక్టోబరు ౩

ఇచటగోపాలాలు నుమార్వాడీయొకమహబూబునగరంలో వెంకమ్మఅను స్త్రీయొహత్యచేయబడియుండిన సంగతి తెలిసినదే. ఈహత్యకు కారకునిగ అనుమానించిన నేరస్తుని మహబూబునగరమునుంచి పోలీసులు ఇక్కడికే మార్వాడీ హత్యాభియోగ విచారణ సందర్భములో తెచ్చి కిమాండులోఉంచియుండిరి. అతడు సెప్టెంబరు ౨౮వతేది రాత్రి కిటికీయొక్క ఊచకువంచి, అందులోనుంచిపారిపోయెను. అందులోని ఇతరఖైదీలను విచారించగా, తాము నిద్రించుచుంటిమి కనుక ఏమిజరిగిరియు తెలియదనిరి. పహరాఉండుపోలీసు జవానుల కూడనిగ్రహించుచుండెను నేరస్థునికై పోలీసులు వెదకుచున్నారుగాని, ఆతనింకను పట్టుపడలేదు.

—

స్థాపితము 1925

దసరాకొరకై క్రొత్తసాకు

వివిధరకములైన క్రొత్తటోపీలు దసరాకొరకై తెప్పించబడినవి, చెస్టర్, ఫర్, మక్మల్, గుండీ బాల్, లెదర్ ఫర్, జరీఫ్మ్సరీ మొదలైనటోపీలు అనఘమైనధరలకు తయారు చేయించబడినవి. ౭ ౫ ౧౧ మా దుకాణమునకు వచ్చిచూచిన విశేషమేలేదు.

వెల చాలా తక్కువ.

యన్. నరసిములు,
కే. రాజయ్యా.

క్యాపు, టోపీ జనరల్ మర్చెంట్సు,
సుల్తాను బజారు, హైదరాబాదు (దక్కను).

ఆంధ్ర ఇన్షూరెన్సు కంపెనీ

(లిమిటెడ్)

హెడ్ ఆఫీసు:-మచిలీపట్నము

అత్యల్పమగు రేటులతో అత్యధికమయిన హామీనిచ్చునది "ఆంధ్ర" మంచిఆర్థికబలంకలిగి వృథావ్యయంకాకుండ అభివృద్ధిని గాంచునది తగుపాటిదినాదాయం కలవారికికూడా తమజీవితముల భీమాచేయుటకు అందుబాటులోనున్నది ఆంధ్రభీమాసంస్థయే.

మా యభివృద్ధిని గాంచుడు.

సంవత్సరము		క్రొత్త వ్యాపారం.	ప్రీమియంరాబడి.	భీమానిధి.
1927	..	రూ. 6,82,500	రూ. 44,330	రూ. 29,000
1930	...	,, 13,73,500	,, 1,93,000	,, 2,15,000
1933	.	,, 19,42,000	,, 2,98,000	,, 7,16,000
1935	...	,, 27,10,000	,, 4,60,900	,, 11,57,000
1939	..	,, 35,29,000	,, 8,06,500	,, 26,30,000

రూ. 14 లక్షలు సర్కారువారియొద్దను, వారంగీకరించిన సెక్యూరిటీలలోను ఉంచబడినవి. అమలులోనున్న వ్యాపారం: రూ. 1,60,00,000

మీరుభీమాచేయుటయేగాక, మీబంధుమిత్రాదులచే మావద్దభీమాచేయింపుడు.

పలుకుబడిగల ఏజంట్లు నిజాంరాష్ట్రమునందంతటను కావలెను.
వివరములకు వెంటనే క్రిందివారికివ్రాయుడు.

గాదేపల్లి జగన్నాథం,
చీఫ్ ఏజంట్
కింగ్ వే, సికింద్రాబాదు.

బాల్యవివాహ నిషేధ ప్రచారము

నర్సంపేట, అక్టో-౭౩

శ్రీయుత గోలకొండపత్రిక సంపాదకుల గారికి—

మహాశయా

"బాల్యవివాహ నిషేధశాసనము ఆమోదప్రచార(ప్రకటన)" ను గూర్చిన మాప్రకటనను, తాము గోలకొండపత్రికలో ప్రకటించి మమ్ము సంతోషపెట్టినారు. తమకు కృతజ్ఞతా వందనములు.

ఆంధ్రమహాసభవారు యిందువిషయమై విజ్ఞప్తులు అచ్చుకొట్టించి ప్రచారము చేయుటలేదని వార్త తెలిసి చాలావిచారంకలిగినది. తాము దయచేసి ఆంధ్రమహాసభవారికి విజ్ఞప్తులు అచ్చువేయించి ప్రతి గ్రామంలో ప్రచారం చేయించి అమాయకప్రజలు సనాతనుల దుష్ప్రచారముకు గురికాకుండా ప్రజలకు బాల్యవివాహదోషం తెలియపరచగలందులకు తగుసన్నాహము జరుపుటకు విన్నవించగలరని మా ప్రార్థన.

వరంగల్ జిల్లా తాలూకా గ్రామములలో ప్రచారంచేయించి విజ్ఞప్తులు శాసనసభాకార్యదర్శి గారికి పంపగలందులకు వాలంటరీలు లేక సభ్యులయొక్కయు ఆంధ్రమహాసభవారు చేసినచో చాలావుపయోగకరమనికూడ అభిప్రాయం- నేను ఈయినవంపలవిజ్ఞప్తులు అచ్చుకొట్టించుటకు ద్రవ్యము యివ్వదలచియున్నాను- దయచేసి అయిదువందలవిజ్ఞప్తులు మాతృభాషలో అచ్చుకొట్టించి వరంగల్లు ఆంధ్రమహాసభవారికి పంపించి మాకు తెలియపరచినచో, వెంటనే ద్రవ్యం మీకు మనియార్డర్ ద్వార పంపగలను-

ఇట్లు

వి. వి. పురుషోత్తంరావు,

లోకనాంధ్రగ్రంథాలయ అధ్యక్షుడు-

గత్తరను అరికట్టు ప్రయత్నములు

(గోలకొండ విలేఖరి)

చెన్నూరు, అజూరు ౧

మట్టును చుట్టుకొన్ని గోటులలోను, సరిహద్దుపైనున్నకొన్ని బ్రిటిషుప్రాంతమందలి గ్రామములందును గత్తరయున్నదని తెలియగానే సర్కారీడాక్టరుగారైన శ్రీ॥ అబొరావుసమూరుగారు వ్యాధిని అరికట్టుటకు పూనుకొనుట ప్రశంసార్హము. బావులలో పుటాష్యం పరమెంగానైటుకలిపినీరు పరిశుభ్రపరుపబడుచున్నది. విక్రయార్థమైవచ్చుపండ్లు కూరలుపరిశీలింపబడుచున్నవి. తెలుగు ఉర్దూభాషలలో గత్తరలేచినచో నెట్లుమెలగవలయునో, రాకుండునట్లు ఏట్లు జాగ్రత్త కావించుకొనవలయునో తెలుపు హెచ్చరీక పత్రములు సైక్లోస్టైలుపై అచ్చువేయించి చెన్నూరులోను తాలూకాలోని అన్ని గ్రామములకును పంపబడి దండోరా వేయించబడినది. అయినను చెరువులలో బట్టలుతుకుట చేపలుపట్టుట మాన్పించుట అవసరము. కల్తీనెయ్యి, నూనెలను చెడినపెరుగు పాలను అమ్మనీయకుండునట్లు తీవ్రపర్యవేక్షణ గావించుట చాలయవసరము.

ఆంధ్రమిత్రమండలివారి

చింతామణి నాటకము

వనపర్తి, సెప్టెంబరు-౨౭

-౨-౨-౮-౪౦ తారీఖున, సవాయి రాజా రామేశ్వరరావు బహాదూర్-బ్వంత్, మహాభూపాల్ బహాద్దరు (రాజాసాహెబ్ వనపర్తి) గారియాధిపత్యమున శ్రీఆంధ్రమిత్రమండలివారు, చింతామణి నాటకమును ప్రదర్శించిరి. ఈ నాటకము యుద్ధసహాయార్థమై వేయబడెను. స్థానిక ప్రభుత్వోద్యోగులగు తాలూకుదారుగారు, మోతీమియాసాహెబుగారు, పురుషోత్తమరెడ్డిగారు మొదలగు ప్రముఖులకృషి ఫలితముగా, నాటకాదాయమేమి, ప్రేక్షకుల కేర్పరుపబడిన సౌకర్యములేమి, చాలా సంతృప్తికరముగా యున్నవి. హాలువద్ద శ్రీ దండుఆగయ్య, టి. బాలకృష్ణయ్యగారి తరఫున రూ॥౧౦. యుద్ధసహాయమునకై, సమర్పింపబడినవి.

నాటకము చాలరసవంతముగా, ప్రేక్షకాకర్షణీయముగాసాగినది. చింతామణి పాత్రధారి మిస్ దాసరి వెంకటరత్నంగారు తన కలకంఠస్వరముతో ప్రేక్షకులనోలలాడించినది. ఈమె నటనాకౌశలమునకును, గానమాధుర్యమునకును సంతోషించి స్థానికప్రభుత్వోద్యోగులు ఒక ౧౦ గా రుపతికమును స్థానిక ప్రముఖులలో నొకరు, అయిన శ్రీగురువయ్యగారొక బంగారుపతకమును బహూకరించిరి.

రాధపాత్రధరించిన మిస్ లక్ష్మీకాంతముగారు, పాత్రోచితమునుపాటించి కడునిపుణముగా నటించిరి. వీరివాచకాభినయము ప్రేక్షకుల ప్రత్యేకాభినందనమునకు పాత్రమైనది.

బిల్వమంగళపాత్రధారి శ్రీ వెంకటశాస్త్రి గారు తొణుకు బెణుకు లేక చివరివరకును తమ పాత్రకెట్టి కళంకములేకుండ పోషించిరి

సుబ్బిసెట్టి పాత్రధారి శ్రీ ఎ. వెంకటరావుగారు ప్రేక్షకుల కడుపుబ్బనట్లునవ్వించి, చాల నిపుణముగా తమపాత్రను నిర్వహించిరి. వీరినటనాకౌశలమునకు మెచ్చి వనపర్తి తాలూకుదారుగారొక పతకమును బహూకరించిరి.

'ఒక ప్రేక్షకుడు'

బాల్యవివాహ నిషేధ శాసనము

సనాతనుల దుష్ప్రచారము

మధిర అక్టోబరు ౧

వర్తకసంఘములో శారదాశాసనమునుగురించి సమావేశ నిర్ణయము జరిగినది. సమావేశమున పాల్గొనుటకు విజ్ఞప్తితో దస్కతులకొరకు నావద్దకు పంపబడెను, మొట్టమొదటనే సంతకము చేయుటకు నావద్దకేలవచ్చితిరని అడిగితిని. ముందుగా మీవంటివారి సంతకమయినతోడనే అందరిసంతకములు తీసికొనుటకు అనుజ్ఞ యిచ్చిరనెను, దీనిలో నాకభిప్రాయభేదముండుటచే చేయనొల్లక సెలవుపుచ్చుకొంటిని, మరియు తాలూకా ఆంధ్రసభాసభ్యుల చేర్చుటకు యీరోజుననే ప్రచారము చేయుచుంటిమి. పనివదలివచ్చుటకు వీలుకలుగదా అనియుకూడా చెప్పితిని. అరగంటలో చలవాది నాగభూషణంగారివస్త్రాలయములోనికి పోతిమి. నావెంట శ్రీజమలాపురపు కేశవరావుగారుకూడా యుండిరి. ఆంధ్రజనసంఘ నియమములు బోధించుచుండగా ప్రచారకులగు పండిత వీరభద్రశాస్త్రిగారు అరుదెంచి మీకొరకే వచ్చినారనిరి- వారివద్దనున్న ఆంధ్రసభా ప్రచారక పుస్తకములుచూచి ఇవియేమిటని అడిగిరి- సభావిషయములు వారికిచెప్పితిని. వారు క్రుద్ధులైరి "ఆంధ్రసభా! మాదిగసభా! యిదియే కొంపకునిప్పుపెట్టినది దీనిలో చందాలు వేయకుడు. దేశద్రోహముతో పనిచేయుచున్నది." అని అనిరి. అందులకు సమాధానముగా తాలూకాసభకు సభ్యులుగాచేరి శ్రీశాస్త్రిగారివాదమును ఖండించిన శ్రీనాగభూషణముగారికి ధన్యవాదము లర్పించితిమి పాపము నాకు మిత్రులును పండితులునుఅయిన శాస్త్రిగారు నివ్వెరపోయి "మధిరను మాదిగగూడెము చేసితిరా? నాసభా తనసభకు వచ్చుటకైన దస్కతులుపెట్ట నిరాకరించుటయా" అనిరి. అచటనున్నవారు యిట్టి దస్కతులు తీసుకొని శారదాశాసనమును నిరాకరించిన దస్కతులివిగోయని శాసనసభవారికి పంపుదురేమోయని భయపడి పెట్టకపోవచ్చుననిరి. ప్రతిరోజు ప్రతికాపనను చేయువారు యివియన్నియు గమనించుచు మీకేల సహకారము చేయుమనిరి గావా సెలవిచ్చిరి. అపుడు శ్రీశాస్త్రిగారు "గ్రామములో కబురంపుతాను. నాలుగుగంటలకే సమావేశనిర్ణయము. మీరు తప్పకరావలయును-" అని వారి వెనుకటిశిష్యులగు వీరాంజనేయ శాస్త్రిగారిని గ్రామములోనికిపోయి చెప్పిరమ్మనిరి- వారిశిష్యుడుకూడా కొంచెము తటాపటాయించెను- ఎందులకన సంఘసురాచారములను నిన్నటివరకు ఖండించుచు గ్రామగ్రామములు తిరిగి ఒకరోజు తద్దిన బ్రాహ్మణార్థముకూడా మరచిపోయి, జంతుబలినివారణార్థము ఉపన్యసించినవారి శిష్యునకు మనస్సు వెనకాడెనని యనుకొంటిని- గురువుగారుకూడ గ్రహించిరి- ఆరుగంటలవరకు మాకార్యక్రమము సాగించి యింటికి రదలెంచితిని- అటుపిమ్మట శ్రీవేంకటకృష్ణయ్య వకీలుగారితో కలసి శాస్త్రిగారు మిత్రులు పిలిచినపుడు పోకుండుట మంచిదికాదని వెళ్ళితిని-

సభలో గు స్వరితో ఉపన్యాసము జరుగుచుండెను- ఆ ఉపన్యాసములో రజస్వలానంతర వివాహము చూపిన సన్యాసిగతిననియు చెప్పదొడంగిరి. అందులకు నామనస్సొప్పక, "అయ్యా! మీరుచెప్పే మాటలలో నాకు భేదాభిప్రాయముగలదు. ఏమయినా మిమ్ములఅడిగి సమాధానము తీసుకొనవచ్చునాయని యడిగితిని. అట్లేననిరి రుక్మిణీవివాహము ఎన్నిసంవత్సరములకు ఆయినదో సెలవిత్తురాయంటిని, దానికి శ్రుతియుల మిరహాయనిరి. "బ్రాహ్మణులలోయింకొకటి చూపెదను యాజ్ఞవల్క్యునకు గార్గితో వివాహ మెప్పుడయినదో తెలుపుదురా" యంటిని. అవియెప్పుడైనను మహాత్ములవిషయమనిరి. ఇంకొకటి అడిగెదనంటిని "రెడ్డి, వెలమ, కమ్మ తదితరకులములలో అనేక శతాబ్దములనుంచి రజస్వలానంతరవివాహములు జరుగుచున్నవి గదా! వారుహిందుజాతికిచెందినవారేనా?" యంటిని, హిందూజాతిలోచెడిపోయి ధర్మశాస్త్రములకుదూరముగానున్నవారని జవాబు. దీనికింకొకసామెతచెప్పిరి సంధ్యావందనాది క్రియలు ఆసత్యాచారత్వములుకలిగినను సనాతనులమని చెప్పుటకు యెట్లువీలగుచున్నదో పైకులమువారుకూటా అట్లే హిందూజాతివారు అనుటకు వీలున్నది!

చూచితిరా వీరిప్రచారము. జాతిని నిర్వీర్యమొనరించుచు హిందూజాతినుద్ధరించ కంకణము కట్టుకొన్నారట. బుద్ధిమంతులైనవారు జవాబిత్తురుగాక! ఇంకొనిటులనుపన్యసించిరి. "విజ్ఞానము లేని యీనిజాంరాష్ట్రములో జవానుదగ్గరనుంచి పెద్దయధికారివరకు లంచగొండితనమున్న ప్రభుత్వశాఖలలో ప్రతిదినమువివాహములగురించి కేసు లుపెట్టుచుండగా లంచములిచ్చికాడిపించుకొనుట సంభవించును. యింకను లంచములెక్కువయగును. జననమరణములరిజిస్టర్లు సరిగాలేని యీదేశములో మనపిల్లలను డాక్టర్లకు వప్పగించవలసిన అధోగతికిపోవుట న్యాయమా, ధర్మమా అడుగంటుచున్నపుడు స్టేటుసనాతనసంఘమువారు నాకు జీతమిచ్చి ప్రచారమునకుపంపిరి. సర్కారువారి హుకుంలువున్నవి." అనినవెంటనే శ్రీవకీలుగారు "మీరు ఒకపార్టీతరఫునచేయుచున్నారుగాని సర్కారుతరఫునచేయుటలేదుగదా! యీ వోటున కుయేమివిలువగలదు. తెలియని మూర్ఖులతో అంగుష్ఠములు రెండుపార్టీలు అర్థించుకొనుచున్నపుడు యీఅంగుష్ఠములు నిజమైనవని గవర్నమెంటు యెటులనమ్మును? ప్రభుత్వములో ప్రజానియోజితులుకాని శాసనసభాసభ్యులు ప్రజలనుండి రాబడినవని దొంగసంతకాలుకూడా నమ్మవలయునుగదా! ఈప్రచారములుగాని యీ సంతకాలుగాని ఫలమిచ్చునవికావు న్యాయమును తేల్చునవికావు" అనిముచ్చటించిరి. అప్పటికి ౨౭ యిరువదియేడుమంది సభ్యులుప్రోగైరి. అపుడు ఓట్లుతీసుకొనెదరని శాస్త్రిగారు సెలవిచ్చిరి. అంతలో (సబ్ డివిజన్ ఆఫీసరు) పింఛను తీసుకొన్న వెంకటరమణయ్యగారు లేచిపోవుచుండగా, "పోవలదు ఓటునిచ్చిపొమ్మ"నిరి. వారు వోటునివ్వ నిరాకరించిరి- అటుపిమ్మట శాస్త్రిగారు వోటుఅడిగిరి- "యీశాసనమునకు వప్పుకొన్నవారు చేతులెత్తండి" అనిరి- తొమ్మిదిమందిలేతులెత్తిరి- నాకుతొమ్మిది వోట్లువచ్చినవి అనివ్రాసికొనిరి- మీకిష్టములేదని సభలోగోలపెట్టిరి-శారదాశాసనము కావలయునని కోరిరిగాని మీరు వోటుయివ్వలేదుఅని నిష్కర్షగాచెప్పిరి- తదనంతరము నాసభలోవచ్చి ప్రశ్నలనడుగుటయా! గోలపెట్టుటయా! మాకుకావలసినది మాకుయిష్టమైనవోట్లు మీరేమైన అనుకొనుడి మెజారిటీగా వోట్లువచ్చినవిఅని వ్రాసుకొంటామన్నారు" నేను సంఘతరఫునతీతముపుచ్చుకొంటున్న పండితుని- అన్నారు- పాపము- పోనీయని మీకు దొట్టువ్రాసుకొంటేమాకేమనియని అందరుతిరిగి ఇంటికివెళ్లిరి.

ఇట్లు

మిరియాల నారాయణగుప్త

గోలకొండ డైరీ

అన్నియు అష్టకం అయిపోయినవి

మాకు జాబులు వ్రాయవద్దు- ఇది తుదిప్రకటన.

పంటలెండుచున్నవి

(ప్ర.వి.) పెగడపల్లి అబాను ౩౦

ఈ గ్రామము సుల్తానాబాదు తాలూకాలో చేరినది. ఇచ్చటదాదాపురెండు నెలలనుండి ఒక చినుకైననుపడలేదు. పునాసపైరులు ఏమాత్రము మంచిగలేవు నువ్వుమొక్కలుకూడ యెండిపోవుచున్నవి. చెరువుకుంటలలో బొత్తిగానీరులేదు. దాదాపు రెండునందలయకరపు తరీసేద్యముయిన డి పైరులు ఎండిపోవుచున్నవి. తేరెజరియాలు ఆయినను లేవు. ఇంతినష్టము వ్రాయనలవికాదు. జనులకుతిండికికూడ బహుకష్టమజరుగుచున్నది. ఇక చేయునదిఏమి? కొన్ని యెకరములతరీ సేద్యమైన దానినివిడిచి సమీపము పొట్టకురాబడినవాటికి నీరుపెట్టితేఫలించునేమో? విచారముగానుండియున్నది. అమలులోనికికూడ తెచ్చుకొనుచుండిరి. ఒక్కగ్రామముకాదు సమీపపు గంగరం శ్రీరాంపురం, కొలనూరు, నాంసానిపల్లిఇంకా ఇదేవిధముగా నున్నవి

ఆంధ్ర బాల సంఘసభ

(స్వ.వి.)

హైదరాబాదు(దక్కన్) అక్టోబరు

నేడుసాయంత్ర రామమంజిల్‌లో ఆంధ్ర బాలసంఘమునుండి శ్రీకొండారెడ్డిగారి కార్యదర్శిత్వమున. శ్రీ ఏ.చన్నకేశవులుగారి అధ్యక్షత క్రింద ఒకసభజరుపబడెను, ఈనాటినుండి సంఘముదిక్కునుండి ప్రతిశుక్రవారము ఏదేని ఒక వ్యాసముపై సభ జరుగుచుండును.

నేటివ్యాసము "బాలబాలికలు ఒకచోకూడి చదువుట శ్రేయమా? అశ్రేయమా?"

పైవ్యాసములో కొందరుసభ్యులు అనుకూలముగను కొందరు ప్రతికూలముగ నుపన్యసించిరి తుదకు అధ్యక్షులవారు ఈరీతిగాచదువుటచే కలుగులాభములును, నష్టములు తెలుపుచు ఇరుపక్కాల సంభాషించిరి.

అబద్ధపు వార్త

బ్రాహ్మణపల్లిలో సనాతనుల తప్పుడుప్రచారమునకై యిదివరలో నేను గోలకొండపత్రికయందువ్రాసివుంటిని, తదుపరిభాద్రపద ౧౩వ రోజున నేను బ్రాహ్మణపల్లికివెళ్ళివుంటిని శ్రీమాన్ పరాంకుశంపురుషోత్తమాచార్లగారు కారణార్థమయి ఆదేగ్రామమునకువచ్చివుండిరి. ఆనటవారికినాకు వాదవివాదముజరిగెను.తుదకు పై గ్రామములో ప్రచారముజరిగినట్లు లిఖితపత్రము ఇవ్వమని ప్రోత్సహించివుండిరి. కావున నేను అందులకుసమ్మతింపక మిన్నకుంటిని? ఇటీవల ..... పత్రికయందు బ్రాహ్మణపల్లిలో ప్రచారముజరిగినదని నాలిఖితపూర్వకముగా వ్రాసి యిచ్చినట్లు ప్రచురించినారని తెలియుచున్నది. కానివీరు అబద్ధపువార్తలయందు అగ్రస్థానము వహించినారని తెలియుటకు సంశయములేదు

ఇట్లు

వై. అర్. శర్మ

(వెనికిరాల జాగీర్)

ప్రకటించబడని వ్రాతలు

ఈక్రిందివిషయాలనుగూర్చి మాకుచేరియున్న వ్రాతలను ప్రకటించజాలనందుకు మేము చాల విచారపడుచున్నాము—

౧) హిందువులు, బాల్యవివాహనిషేధ శాసనావశ్యకత

౨) సువర్ణాక్షతలు (పద్యాలు)

౩) కరీంనగరంజిల్లా పర్కాలతాలూకాలో నిఅకిసేపల్లిగ్రామపు పెండ్లివార్త (సంతకములేదు

౪) వరంగల్లుజిల్లాములుగుతాలూకాలో నాగరం రామన్నగూడెం మున్నగుగ్రామాలరైతులమొఱ

౫) దున్నపోతు బక్కైకంటె వాలుగంతులపెద్దజంతువా?

౬) గోండులవిషయమైప్రధానమంత్రిగారిపేరలేఖ

౭) సిరిసిల్లతాలూకాలో బాల్యవివాహ ప్రచారము.

౮) శాంతిమార్గము (పద్యాలు)

ఇత్తెహాదుల్ ముసల్మీను సంఘమువారి ప్రచారము

ఆంధ్రమహాసభ వారికి మనవి

(ఓ.వి.)

మహాదేవపురం (జిల్లా కరీంనగరం) ,౩౦ అక్టోబరు

ఈగ్రామము చాలపురాతనబస్తి ఇచ్చట కమీసీలుకచ్చేరివుండెను ఇప్పుడు అట్టికచ్చేరీలు ముందెన్నడో పుంచబడెను ఇచట ఒకసిథిలమైనకోటగలదు.

ఇచటప్రజలకు విద్యలోపమువుండుటచే ఒక పుస్తక భాండాగారము స్థాపించుటకు యెన్నెన్నియో ప్రయత్నములుచేసితిని, కాని అవినిష్ఫలమైనవి. ఆంధ్రమహాసభవారైనను వచ్చి స్థాపించగలరని యీపత్రికమూలమున వారికి మనవిచేయనైనది ఈగ్రామానికిరోడ్డులేదు కర్పపతులలో పర్కాలనుండి (మహాదేవపురం) యిచటి నిర్మాణపుపనులు సర్కారువారు చేయించుటకు ప్రారంభించియుండి యిప్పుడుఆట్టిపని ఆగినట్లు తెలియుచున్నది. ఇచ్చటఐకమత్యములేదు. గ్రామజనులయందుదయయుంచిఆంధ్రమహాసభవారు రాగలరని మాదృఢమైనవమ్మకము ఇచ్చట ఇత్తెహాదుల్ ముసల్మీనుసంఘము స్థాపించినారు అధిపతి అబ్దుల్‌రహీమానుఖాన్ గారువారియుపన్యాసాలు జరుగుచునేయున్నవి నవముస్లిముల చేయుటకూడ జరుగుచున్నది.

రాగిని బంగారముచేస్తానని మోసపుచ్చినవాడు

తుదకు రెండేండ్లకఠినశిక్ష పొందినాడు

బొంబాయి అక్టోబరు ౪

అబ్దులురహిమాను కబీరుద్దీను అనుపేరుగల మనుష్యుడు యిదివరకు వేలకొలదిరూపాయలను వ్యయపరచి చాలమసీదులను కట్టించినాడు, రజతోత్సవనిధికి ౧౨ వేలరూపాయలిచ్చినాడు. ఇతడిప్పటివరకు ౧౨ సారులు పెండ్లిచేసికొనినాడు. ఇతడు అనేకవేశ్యలపెట్టుకొన్నాడు. వాటిలో అబుబెను అనవ అనునదొకటి,

"ఇతనికి భగవదనుగ్రహమువల్ల అద్భుతశక్తులు లభించినవి. ఇతడు రాగినిబంగారముగా మార్చగలడు అనుగట్టినమ్మకము ప్రజలలో చాలమందికి కలుగులాగు ఇతడుపనిచేసినాడు, అరీతిగ చాలామంది ధనవంతులతో యితడు పరిచయమును పొందెను, ఇతనికి ఒకడు నూరురూపాయల ఖరీదుగల ఒకబ్యాంకినోటునుయివ్వగా మరల అతనికి రెండు నూర్లరూపా . లనోట్లనిచ్చెను. ఇట్లే తనకీయబడిన నోట్లఖరీదుకు రెట్టింపుఖరీదుగలనోట్ల నితడు చాలమందికిచ్చెను, కొందరు రాగికడ్డీలు మొదలైనవాటిని తెచ్చియివ్వగా యితడు వారికి ఆదేతూకముగల బంగారపుకడ్డీలనిచ్చినాడు. ఇట్లుజేయుటవలన చాలమందికి యితనిమీద గట్టినమ్మకముకలిగినది, ఈరీతిగా యితడు చాలమందిధనవంతులకు గట్టినమ్మకమును కలిగించి కొన్ని యేండ్లలో వారివద్దనుంచి అయిదులక్షల రూపాయిలఖరీదుగల నోట్లు మొదలైనవాటిని తీసికొని వారినందరిని మోసముచేసెను, అందువల్ల పోలీసువారితనిమీద బొంబాయిలో కేసుచేసిరి. మేజిస్ట్రేటు యితనికి రెండేండ్లు కఠినశిక్షవిధించెను.

ఫసలీ క్రొత్తసంవత్సరం

హైదరాబాదు అబాను ౨

ఈదినంనాడు దీనిని "జాతీయ" పండుగచేయుటకై ప్రయత్నా . చేయుబడినవి. హిందూముసల్మానుక్రైస్తవ పార్శీలలోనివారిచే కొన్ని వాళలలో ఉపన్యాసాలిప్పింపబడినవి. సభాంతములో అందరును నిలబడి మ-ఘ-వ-నిజాంప్రభువుగారికి తమభక్తి విశ్వాసాలను ప్రకటించుతీర్మానమును అంగీకరించిరి.

త్రిమూర్తుల ఒడంబడిక

వివిధ దేశాల వైఖరులు

జర్మనీ, ఇటలీ జపానులఒడంబడికను గూర్చి బ్రిటను. అమెరికా, రష్యాల ప్రభుత్వముల వైఖరులు నిర్ధారణగా ఇంకను తెలియలేదు. బ్రిటిషు ప్రభుత్వమువారు ఇంకనుఆలోచించుచున్నారట. ఈఒడంబడికచే జపాను బ్రిటనుకు శత్రువగును కాబట్టి, జపానుసంతృప్తికై ఇదివరలో బ్రిటిషువారు అంగీకరించి మూసివేయించిన బర్మారోడ్డును, అమూలకైనిర్ణయించినగడువు అక్టోబరు ౧౭వ తేదినతీరగానే, ఆరోడ్డుపై వైనాకుసరకులను పోనిచ్చువిషయముఇపుడు ఆలోచనలోనున్నదట. అమెరికావారుకూడ ఈసూచనను బలపరచుచున్నారట. అమెరికా ప్రభుత్వమువారును బ్రిటిషుప్రభుత్వమువారును తమతమప్రతినిధులను యీసమస్యనుగూర్చి చర్చించుటకు ఏర్పాటుచేసి యున్నారు. ఆస్ట్రేలియా ప్రభుత్వప్రతినిధికూడ ఇందులో కలియును. జపానుసమూరప్రాచ్యములో రష్యా విరోధియని ప్రసిద్ధిగనుక అమెరికావారును, బ్రిటిషువారును జపానుకు వ్యతిరేకముగా చర్యగైకొనదలచినపుడు తమకు రష్యా సహాయమును సంపాదించుకొనువిషయమైకూడ రష్యాలోని తమతమ రాయబారులచే ఆలోచనలు జరిపించనున్నారు అప్పుడేమాస్కోలో అమెరికా రాయబారి స్టైన్‌హార్డుగారు రష్యా విదేశాంగమంత్రియగు మొలటొవుగారితో సంభాషణలు ప్రారంభించినారు. చికాగోఅనేది అమెరికాలోఒక రాష్ట్రము. చికాగోలో విదేశీయ యుద్ధప్రవీణులపరిపాలక సంఘమువారు సెప్టెంబరు ౨౦వ తేది సమావేశములో జర్మనీ, ఇటలీ, జపానులకు ఆహారపదార్థములను, సైనికావసర పదార్థములను ఏమాత్రము పోనీయకుండ కట్టుదిట్టములను అమెరికా ప్రభుత్వమువారు చేయవలెనను ఒకతీర్మానమును ఆమోదించినారు, అమెరికానుండి కొన్ని యుద్ధనౌకలును ఆస్ట్రేలియాకు న్యూజీలెండుకు పంపదలచినారు, ఈజెప్పుడుండే జపానుకు ప్రస్తుతపోనీయకుండచేయుచున్నవట, రష్యావారికి జర్మనీవారు జపానుతో ఒడంబడికకుదుర్చుకొనుటకు ముందేల సంగతిని తెలియజేసినారట రష్యా ప్రభుత్వపక్షపుపత్రికలు ఈఒడంబడికచె రష్యాతో జర్మనీ, ఇటలీ, జపానులకు యిప్పుడున్న సంబంధములుమారవని ఒడంబడికలో స్పష్టముగా చెప్పబడినందుకు సంతోషించినవి త్వరలో యుద్ధముతూర్పు ప్రాంతమునకు వ్యాపించవచ్చునని ఆపత్రికలు సూచించినవి, జపానుప్రభుత్వప్రతినిధి యొకడు సెప్టెంబరు ౨౯వ తేదినాడు పత్రికల ప్రతినిధులతో ముచ్చటించుచు అమెరికా, బ్రిటనులతో సంబంధములను క్రొత్తగాకుదుర్చుకొనవచ్చునను ఆశ జపానుప్రభుత్వమువారికి పోలేదనిచెప్పిరి, చైనాలో ఒకపత్రిక సింగపూరుకొక్కకై బ్రిటను చైనాలకలిసిపనిచేయుటమంచిదని అభిప్రాయమిచ్చినది,

.....నాను రెండు భాగములుగాచేయుటకు ఒప్పుకొని రష్యావారు తమతో ఒకరిపైనొకరుదాడిచేసికొనకుండు ఒడంబడికను చేసికొనవలెనని జపానువారుకోరగా రష్యావారు అందుకిష్టపడలేదని తెలియుచున్నది

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర ఆశ్వీయుజ శు॥ ౧౩
సోమవారము

వైద్యశాఖా నివేదిక

మనరాష్ట్రీ వైద్యశాఖా నివేదిక ౧౩౪౮ ఫసలీది సకాలంలో వెల్లినందులకు మేమీశాఖవారిని అభినందించుచున్నాము. ఒకటి రెండేండ్లనుండి చాలాశాఖలు తొందరతొందరగా నివేదికలను బయటపడవేయుచున్నవి. ఇంకను సోమరితనములోనుండు ఒకటిరెండుశాఖలుకూడ నిద్ర దులుపుకుంటే బాగుంటుంది.

ఈనివేదికలో అనేకాంశములు విజ్ఞానప్రదములైనవున్నవి. ౧౩౪౮ ఫసలీలో రాష్ట్రజనసంఖ్య ౧ కోటి ౬౧ లక్ష ౯౮౨౦ మంది అని తెల్పినారు. ఈ లెక్కప్రకారము రేపు ౧౩౫౧ ఫసలీలో తేలునట్టి జనాభా ౧ కోటి ౭౦ లక్షలుండును. రాష్ట్రములో నూటికి ౯౮ పాళ్లు ఖాల్సాలోనివనిన్నీ నూటికి ౪౨ పాళ్లు జాగీరు ఇలాకాలోనివనిన్నీ తెల్పినారు. తెలంగానాలో ప్రతి చదరపు మైలులో ౧౧౦ మందిన్నీ మరాట్వాడాలో ౧౭౦ మందిన్నీ నివసించుచున్నారట. గ్రామాలలో నూటికి ౭౯ పాళ్లున్నూ నగరాలలో నూటికి ౧౧ పాళ్లున్నూ నివసించుచున్నారట.

ఈ నివేదికలో వైద్యశాఖయు ఆరోగ్యశాఖయున్ను చేరినవి. వైద్యశాఖలో అధికారుల జీతాలు ౯౦ పాళ్లు. మందుల ఖర్చులే కొద్దిపాటియో యేమో. రాష్ట్రములోని వైద్యాలయాలపై ౧౭ లక్షల ౩౦ వేల చిల్లర వ్యయమైనది. అందు అధికారుల జీతాలు, నౌకరులజీతాలు, అలవెన్సులు భత్యాలు, దౌరాలు, ఇంటి కిరాయలు ఇవిమాత్రమే ౧౧ లక్షలవరకు వ్యయమగుచున్నవి. రోగులకుతిండిఖర్చు ౧ లక్ష ౩౯ వేలు. మందులకు ౨ లక్షల ౨౩ వేలుమాత్రమే! ఈసంవత్సరం (అనగా నివేదికా కాలములో) బంగ్లాలపై ౩౮ లక్షల చిల్లర వ్యయముచేసినారు. అధికారులజీతాలు, బంగ్లాలపై ఖర్చులు తగ్గించి మందులెక్కువగాకొని పల్లెలోను అనుకూలమగునట్లు ఏదైనా మార్గముంటుందేమో ప్రభుత్వమువారు ఆలోచన చేయగలరు.

ప్రభుత్వము వారు ఇప్పుడు ప్రతి తాలూకాలోను వైద్యాలయాల స్థాపించినారు. కొన్నిగ్రామాలలో యునానీ వైద్యాలయములు కూడా పెట్టించినారు. హైదరాబాదు నగరములో అపూర్వమైన వైద్యసౌకర్యాలు కావించినారు. అన్నియును చాలాప్రశంసాపాత్రమనుటలో సందేహంలేదు. ఒక ఆయుర్వేదానికే సరియైన స్థానం కానరాదు. అది అన్నివైద్యాలకు మాతృస్థానం. నూటికి ౭౫ మంది రాష్ట్రజనులు దానిపైననే ఆధారపడినారని ఈ నివేదికవల్లనే ఊహించుకోవచ్చును. ఎట్లనగా రాష్ట్రములోని ఆసుపత్రులలో చికిత్సపొందినవారు ౩౨ లక్షల ౬౦ వేలమంది. అనగా నూటికి ౨౦ మంది చికిత్సపొందినారు. మిగతమందిలో నూటికి ౫ వంతున యూనానీచికిత్స పొందియుందురు. మిగతనూటిలోని ౭౫ మందికి ఆయుర్వేదమే దిక్కు.

మందులు కొను విషయములో విశేషంగా దేశీకంపెనీలవద్ద కొన్నట్లు తెలిపినారు. ఇదిచాలామంచిపని. "ఏసెప్టిక్ ఫర్నిచర్" రాష్ట్రములోసిద్ధంచేయువారు లేకపోయిరాయేమి? పంజాబులోని కంపెనీల కెందుకు గుత్తాకియ్యవలెను? ఈవిషయంలో సవరణకావలసినదే యని మాయభిప్రాయము. ఇది ముందుచేయుదురుగాక.

నివేదికాకాలములో తెనుగు కన్నడ, మరాటీభాషలలో స్త్రీ డులను (యక్షిణీ అద్దముపై పటాలను) ఛార్టులను (కాగితముపై పటములను) తీసి వివరించి ముద్రించినారని తెలిపినారు. ఇది పల్లెటూరిప్రజల కత్యంతానుకూలమగు విషయం. కాని పల్లెలలో సినిమాప్రచారానికై ద్రవ్యములేదని జిల్లా అధికారులు వీటికి సరియగు ప్రోత్సాహమియ్యకపోయిరని నివేదికలో తెలిపినారు. ఇదిమాత్రము విచారకరము.

రాష్ట్రములో జనులు అత్యధికంగా మలేరియా (చలిజ్వరాల) చే చచ్చుచున్నారని తెలిపినారు. ఏటేట ౧ లక్షకుపైగా చనిపోవుచున్నారట. దీనివలన పల్లెలలో ప్రత్యేకశ్రద్ధ, ప్రచారము, మందులసప్లై అవసరమని అనిపించుచున్నది. వైద్యశాఖవారుకూడా దీనిని గ్రహించి శక్తివంచనలేకుండా చేయుచున్నట్లు వ్యక్తమగుచున్నది. మలేరియా తర్వాత ప్లేగు, గత్తర (కలరా) అమ్మవర్తులు స్ఫోటకవ్యాధి, అనునవి ఎక్కువ ప్రమాదకరములైనట్లు నివేదికలో తెలిపినారు.

నివేదికలోని ఒక అంశము ప్రత్యేకముగా గమనింపదగినది. జాగీరీఇలాఖా వైద్యాలయం వైద్యశాఖవారివశములోలేదు. అందుచేత అచ్చటవైద్యసౌకర్యాలులేకపోవుట అటుండ అచ్చటినుండియే అంటుజాడ్యాలు వ్యాపించుకొనుచు దీవానీఇలాఖాలోనష్టముకలిగించుచున్నవనినివేదికలో తెలిపినారు. ఇదిసదారణాలాసత్యము. జాగీర్దారులు, సంస్థానికులు సాయిగావారు తమ ఆదాయాన్నే చూచుకొందురు. ప్రజల సౌకర్యాలు వారి సనదులలో వ్రాసిపెట్టలేదు. వారికిజాగీరుఆదాయం అనుభవించేదానికే పూర్వం ఆసఫియా ప్రభువులు అనుగ్రహించియుండిరట! అందుచేత జాగీర్లలో పన్నులెక్కువ, విద్యనుసున్న, ఆరోగ్యం అడిగేవారులేరు పోలీసు అధికారాలుంటే అవి దుర్వినియోగం అగుచుండును. అక్రమవసూలున్నుల వసూళ్ళకు ఈ పోలీసులు పనికివత్తురు. సుమారు ౮ ఏండ్లనుండి యీవిషయమును గురించి ప్రభుత్వానికి మనవి చేసుకొనుచున్నాము. జాగీర్లలోని విద్యాది సౌకర్య లోపాలవలన ప్రభుత్వానికంతయు కళంకము కలుగుచున్నదనినుమే మొట్టమొదట ప్రభుత్వము యొక్కయు ప్రజలయొక్కయు దృష్టినాకర్షించియుంటిమి. మాటిమాటికీవిషయాన్ని ఉద్ఘాటించుచునేయున్నాము. రెండేండ్లనుండి ప్రభుత్వనివేదికలలో ఈచర్చలు ప్రారంభమైయున్నవి. ప్రభుత్వమువారు ఈజాగీరులలోని లోపాలను గ్రహించినందులకు మేము వారికి అతివినయముతో మా గాఢమగు కృతజ్ఞతను తెలుపుకొనుచున్నాము.

ఈనివేదికలో గ్రామాలలోని అవసరములను బాగుగాగుర్తించి నొక్కిచెప్పియున్నారు. గ్రామాలలో అవిద్య తాండవించుచున్నదనిన్నీ, గ్రామజనులు మురికి మైల మలమూత్రాలు వీధులలో పడవేయుచున్నారనియు, అనేకమూర్ఖాచారములు వారిలో పట్టువడినవనియు త్రాగుడునీటి సౌకర్యాల అవసరంచాలా కలదనియు, వారిలో ఆరోగ్యవిధులుబాగుగా తలకెక్కునట్లు బోధించవలెననియు నివేదికలో రెండుమూడుతావుల నొక్కిచెప్పియున్నారు. ఇదిగొప్ప శుభసూచకం. తొందరగా వైద్యశాఖవారు ఎక్కువ ప్రచారకుల నేర్పాటుచేసి ఆరోగ్యప్రచారము చేయవలెను. పైగా గ్రామాధికారులకు ప్రత్యేకాధికారాలిచ్చి మలమూత్రాలవిడిచి వీధులను మురికిచేయువారినినిరోధించునట్లుచేయవలెను. గ్రామపంచాయతులను ఏర్పాటుచేయించిన ఈ పనులు మరింత వేగముగా సులభముగా తక్కువ వ్యయముతో నెరవేరును.

గాంధీగారు వ్రాయించిన ట్రీ "హోం అండ్ విలేజడాక్టరు" అనుగ్రంథమువంటి గ్రంథాన్ని గ్రామజనులసౌకర్యార్థము ముల్కీభాషలలో వ్రాయించి ముద్రించి చాల అగ్గువలో లభించునట్లుగా నెలనిర్ణయించి పంచిపెట్టవలెను.

మొత్తముపై వైద్యశాఖవారు చాలామంచిపని చేసినారనియు చేయుచున్నారనియు వారిని మేము మనఃపూర్తిగా అభినందించుచున్నాము.

దేశముఖు వధ

శవాన్ని కాల్చివేయుట

(వి.వి) నల్లగొండ, అజారు౧

ఈతాలూకాలోచేరిన యినిగోడు దేశముఖు అగు శ్రీయుత రాంరెడ్డిగారు ౨౧ అజాౙ రాత్రిపన్నెండుగంటలకు నల్లగొండకు కచ్చేరిపై వచ్చుచుండగా. దోమలపల్లిగ్రామము ఇవతలికి ఒకమొంపులోకిరాగానే పదహారు మంది సమూహము కచ్చరమచుట్టుచుట్టుకొనిరట. వారిచేతిలో కత్తులు, కటారులు, తుపాకులు మున్నగునవికలవట. వీరినిచూడగనే కచ్చరమునతోలేవాడు, మండలికంఠిలితో, గారినిచూపించుమన్నమంగలి పారిపోయిరట. ఒకడు బండిలోయున్న రాంరెడ్డిగారిని గురిచూచి తుపాకితో కాల్చెనట. పూర్తిగ ప్రాణమువిడక కిరసనాయిలు బండిపైచల్లి తగులబెట్టిరట. ఈమాటకు పూర్తిగ బండి భస్మముఅగునో కాకపోవునోయని కొన్ని కాటి, ఈతమట్టు తెచ్చివేసిరట. పారిపోయినమనుష్యులు దోమలపల్లిలో పటేలుతో చెప్పుకొనిరట. తెల్లవారి ఉదయముగుసరికే నల్లగొండకు రిపోర్టురాగానే రక్షకశాఖవారు అక్కడికివెళ్ళినారు.

కవిసమ్మేళనము

హైదరాబాదు (దక్కను) అజారు ౨

హైద్రాబాదు నగర శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయ వార్షికోత్సవము ఈ సంవత్సరము అక్టోబరు ౨౩వ. తేదీనుండి జరుగును. ఈఉత్సవ సందర్భమున ౨౪, ౨౫ తేదిలలో కవిసమ్మేళనము జరుగును.

ఆంధ్ర యువజనసంఘము- గాంధీజయంతి

ఆంధ్రయువజన సంఘమువారు హైద్రాబాదు ఫీల్ఖానా శ్రీసదనంలో బూర్గుల రామకృష్ణారావుగారి అధ్యక్షతలో గాంధీజయంతిని జరిపిరి. యం రామచంద్రరావు, యమ్.కే.రావు, ధూళ్ గారలు ఉపన్యసించిరి.

ప్రభుత్వ అంచెనాపట్టి

ఆదాయం ౯ కోట్లుదాటింది

నికరాదాయం ౩ లక్షల ౩౨ వేలు

ఆదాయంపన్ను ముందుకు ఏర్పాటగును

హైదరాబాదు అజారు ౭

౧౩౫౦ ఫసలీసంవత్సరానికిగాను హైద్రాబాదుప్రభుత్వమువారు అంచెనాపట్టిని సిద్ధంచేసిప్రకటించినారు. అందలివిశేషమేమనగా.

ఆదాయం	౯	కోట్ల	౨౬	లక్షల	౫౧	వేయి
వ్యయం	౯	,,	౨౩	,,	౧౯	,,
నిలువ			౩	,,	౩౨	,,

సర్ అక్బర్ హైదరీగారు ధనశాఖపై (ఫైనాన్సు) కార్యదర్శిగా నుండినకాలంలో ఒక క్రొత్తపద్ధతిని లేవదీసియుండిరి. అది "త్రివార్షికపట్టిక" అది ౧౩౩౭ ఫసలీలో ప్రారంభింపబడెను. ఈపద్ధతిప్రకారం మనరాష్ట్రంలో ఈ ౧౫ ఏండ్లలో ఎన్నడున్నూ లోటుఅంచెనా సంభవించనేలేదు ఆదాయంకూడా పెరుగుతూపోయింది. ఏమైనా క్రొత్తపన్నులు వేసినారంటే అవిమోటారుపన్నులు, అగ్గిపెట్టలపై, చక్కెరపై, సిగరెట్లపై వేసినపన్నులేకాని మరేమిన్ని కావు.

ఈయేటి అంచెనాపట్టిలో మరొకవిశేషమేమనగా హైద్రాబాదునగర పురపాలకసంఘానికి ౪౦ లక్షల అప్పుయియ్యబడినది. ౧౫ లక్షలు జిల్లా లోకల్ఫండులకప్పుగా నియ్యబడినవి.

బావులను త్రవ్వుటకై ౮ లక్షలు ప్రత్యేకింపబడినవి. ప్రాథమికవిద్యపై ఎక్కువవ్యయం అంగీకరింపబడినది.

ఈయేటి ప్రత్యేకపరిస్థితులనుబట్టి క్రొత్తపన్నులనువేసి ఖర్చులుతగ్గించే అవసరమేర్పడింది. అందుచేత ఆదాయంపన్ను విధించుటకై బ్రిటిషిండియానుండి ఒకవిషయజ్ఞానిరప్పించి వారిసలహాపొందదలచినారు. మ.ఘ.వ ప్రభువుగారిఅంగీకారమునకై నిరీక్షింపబడుచున్నది. గజెటెడ్ అధికారుల అనగా పెద్దపెద్ద జీతాలనుతినే ఉద్యోగుల జీతాలలో కోతలుకోయుటకై ఒకఉపసంఘము ఏర్పాటైనది.

పరిశ్రమలు వ్యవసాయం వృద్ధిఅగుటకై ఏర్పాట్లుచేయుచున్నారు. అందుకొరకై భూమిగిర్విబెంకును స్థాపించుచున్నారు.

౧౩౫౦ ఫసలీ అంచెనాపట్టినిగురించి ధనశాఖసంబంధమగుమంత్రిగారగునవాబు మెహిదీయార్జంగు బహద్దరుగారిట్లు అభిప్రాయమిచ్చినారు. "కాలపరిస్థితులు బాగాలేవు యుద్ధమొకటిదాపురించినది. అట్లున్నను దేశాభివృద్ధికరమగు శాఖలకు లోపముకలిగించలేదు. యుద్ధకాలములో పరిశ్రమలభివృద్ధినొందిరను విషయంలో ప్రభుత్వంవారు మంచిశ్రద్ధకలవారై యున్నారు. ఆదాయంపద్దులలో ఈక్రిందివాటిలో పూర్వంకంటె యెక్కువఆదాయం అంచెనా వేయబడింది.

భూమిపన్నులం	౧౫	లక్షలు	ఎక్కువ
సుంకాలు	౨౦	,,	,,
నోట్లు	౪౫	,,	,,
చక్కెరపన్ను	౩౫	,,	,,
టప్పా	౧	లక్ష	,,

వ్యయాలలో ఈక్రిందివి గమనింపదగినవి.

బావులకు	౮	లక్షలు
నల్లగొండ చెరువులింగపేరి	౩౫	,,
కోడ్లకు	౧౦	,,
పెండ్రిపాకాలకట్ట	౧౧	,,
దండీ ఆనకట్ట	౧౨	,,

హైద్రాబాదునగరములో ఈక్రిందివాటికిప్రత్యేకంగా వ్యయంచేయుచున్నారు.

బంగ్లాలనిర్మాణంకై	౨	లక్షల	౧౪	వేలు
త్రాగుడునీటిపనులు	౩	,,	౧౯	,,
కాలువలు	౩	,,	౪౦	,,
విమానాశ్రయం	౩	,,	౫౦	,,
జనాభా	౧	,,	౭౫	,,
యుద్ధానికిచందా	౨౧	,,		
౨కొత్తసైన్యదళాలు	౩	,,	౭౯	,,

పెద్దపెద్దఖర్చులకుగాను ౧౧౨ లక్షలు ప్రత్యేకించినారు ఈ విశేషాలన్నింటికిని మూలపురుషులు. రైటుఆనరబిల్ నవాబు సర్ హైదర్ నవాజ్జంగుబహద్దరుగారే వారి దూరదృష్టిచేత ఇట్టి లాభప్రదమైన అంచెనాపట్టీ ఏర్పాటేర్పాటగుచున్నది. అందుచేతనే ఈఅంచెనాపట్టీకి తమఅంగీకారమును తెలుపుచు మ.ఘ.వ. నిజాంప్రభువులుంగారిట్లు వ్రాసినారు.

"సర్ అక్బర్ హైదరీగారు ఆదాయద్రవ్యాన్ని శాఖావిభజన చేసినదానినట్లే అంగీకరించి నవాబు మెహిదీయార్ జంగును, ఫైనాన్సు కార్యదర్శియైన లియాఖతుల్లాగారునతమవిశాలానుభవాన్ని బట్టియీయుద్ధకాలంలోకూడ ప్రజాహితకార్యాలను మూలబడకుండావాటియథాప్రకారం అవకాశాలేర్పాటుచేసినదానిని నేను చాలాపసందుచేసినాను"

రానున్న జనాభా

హైదరాబాదు (దక్కను) అజారు ౭

హైద్రాబాదు సంస్థానజనాభా ౧ మార్చి ౧౯౪౧ నాడు తీసికొనబడును ఈతడవ తీసుకొను పట్టీలలో కొన్నికొత్తవిచేర్చినారు వేలిపనులు జీవనాధారము, అనుద్యోగిత, సంతానము, సంతానవిరోధము, సమిష్టికుటుంబము, మున్నగువంటాలనుగురించికూడ పట్టీలు సిద్ధం చేయుచున్నారు.

మేయరు నిధి

హైదరాబాదు (దక్కను) అజారు ౭

హైదరాబాదునుండి లండన్లో బాంబులచే నష్టపడినవారి సహాయార్థము మరల ౨౦౦౦ పౌనుల పైకం పంపబడినది.

ప్రాథమికస్వత్వములు

తగ్గించబడ్డ ధర

కర్త: సురవరం ప్రతాపరెడ్డి బి. ఏ. బి. ఎల్.

ఇదివరలో దేశోద్ధారక గ్రంథమండలివారు రెండుమాసాలలోనే పై గ్రంథం ప్రతులు ౧౦౦౦ అమ్మి వేసినారు. అప్పుడు ౫ అణాలకొక ప్రతి అమ్మినారు.

మావద్ద ౯౦౦ కాపీలు ప్రత్యేకముగా ఉంచినవి మిగిలియున్నవి.

ప్రతి ఒక్కంటికి ౩ అణాలు మాత్రమే నిర్ణయించినాము

వి. పి. గా మూడుపుస్తకాలకు తక్కువగా పంపబడవు

ఒక్కటి కోరువారు టప్పావ్యయములతోసహా ౪ అణాల ౮ పాయీల టప్పాటిక్కెట్లు (స్టాంపులు) పంపినచో బుక్కుపోస్టుగా గ్రంథంపంపబడును

గోలకొండ పత్రికాలయం హైద్రాబాదు - దక్కన్

నవాబ్ బహదర్ యార్ జంగ్ గారి ప్రచారము

దేశభక్త, కొండా వెంకటప్పయ్యగారి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

దేశభక్త కొండవెంకటప్పయ్యగారు ఈక్రింది ప్రకటనను పత్రికలకు నిచ్చిరి:-

హైస్రాయి గారు మద్రాసువచ్చి వెళ్ళిననాటినుండి ఆంధ్రజిల్లాలలో మ. ఘ. నైజాంప్రభువుగారు రాయలసీమజిల్లాలను వారికివ్వవలసినదిగ బ్రిటిషు ప్రభుత్వముతో చేరను కాడుచున్నారను కింవదంతివ్యాపించియున్నది. ఈఉద్దేశ్యముపై చేప్రజలవమ్ముటకుకూడ అసందర్భముగావున్నది. ఏదియెట్లున్న ఈమధ్య నవాబ్ బహద్దూర్ యార్జంగు బహద్దూర్ గారు బెజవాడ, తెనాలి మద్రాసులలోయిచ్చిన ఉపన్యాసములవల్ల వీరిఅధ్యక్షతక్రింద ముస్లింయువక సమావేశములో ఉత్తరసర్కారులను రాయలసీమను నైజాం ప్రాంతములో కలుపవలెనిదని బ్రిటీషువారిని కోరుచు గావించినతీర్మానమువల్ల కొంచెముఅనుమానమునకుతావిచ్చుచున్న దీవదంతి కేవలకాలయింకా ఏమన్నా వున్నదాయని ఈనవాబు గారు నైజాంరాష్ట్రీధనికులలో ముఖ్యులు, పలుకుబడిగలవారు. అందువల్ల ఈసందర్భములో వారిఉపన్యాసాలను, అభిప్రాయాలను అంతతేలిగ్గా తీసివేయతగ్గవికావు. ఈప్రాంతములను నైజాంరాష్ట్రమునకు చెందజేయుటకు వారిచెప్పుకారణములు సబబుకావు. సహేతుకములుకావు. ఎప్పుడోఒకప్పుడు యివి నైజాముకుచెందినవిగదాయని యిప్పుడువాటిని కోరుటములో అర్థములేదు అదికారణముకాదు వీటినికలిపిన దక్కనులో ఒకసంస్థానము బలవంతమై పరిపాలనసౌకర్యంకొరకు దనుటకూడకారణముకాజాలదు.

పాకీస్తాన విభజనకు యిదేమన్నా కారణమంటే అదీకనబడదు. హైదరాబాదు సంస్థానంలో ముస్లిములు చాలమైనారిటీలోవున్నారు.ఇక ఉత్తరసర్కారులలో, రాయల్సీమలలో ముస్లింజనాభాగురించి చెరిచెప్పనక్కరలేదు.

యిప్పుడు ప్రపంచములో స్వయంనిర్ణయాధికారం కావాలనిఉద్దేశ్యం ప్రబలివున్న కాలంలో ప్రాంతములను ఒకసంస్థానంనుండి మరొకదానికి ని మ్పు ట న్యాయవిరుద్ధము చట్టవిరుద్ధము, పశువులలాగ ఒకరాజా మరొకరాజా

ఋణపరిష్కార శాసనము

హైదరాబాదు (దక్కను) ఆగాగు ఉ ఇదివరలో ఋణపరిష్కారాలనుగురించి కొన్ని స్థలాలలో మాత్రమే సంఘాలుఏర్పాటైయుండెను. కాని భూమిగిర్వీబెంకులు స్థాపనకావందున అవికూడా చక్కగా పనిచేయకుండెను. ఇప్పుడు హైదరాబాదు ప్రభుత్వమువారు భూమి గిర్వీబెంకులను స్థాపించుట కాజ్ఞాపించినారు. అందుచేత ఋణపరిష్కార శాసనాన్ని రాష్ట్రమంతటను వర్తించునట్లుఆజ్ఞాపించినారు.

—

కు ప్రజలను మార్చుట. అమ్ముట ఏనాటిమాటో యిదిమట్టుకు చెప్పగలను. బ్రిటిషుప్రాంతములో వున్న ప్రజలు ఎట్టిమార్పును అంగీకరించరు. వీరు హైదరాబాదుసంస్థానములోని పరిస్థితులను బాగాఎరుగుదురు. అదిచాల వెనుకపడివున్న సంస్థానమనికూడ తెలుసును.

ప్రజలకు సర్కారు, రాయలసీమలను నైజాంసంస్థానమునకు యిచ్చుట యనునది. అసందర్భాభిప్రాయను తెలుసు. ప్రజలకు తెలియకుండ యిటువంటి అవాంతరముసంభవించేయెడల, దాని ప్రతిగ్రహీతకూడ ఫలితమునకు బాధ్యులు కావలసివుంటుందని మాత్రం హెచ్చరించుచున్నాను.

జ్వరపరిశోధనసుండి తెలుపబడిన విషయములు.

శ్వాసతీసుకొనుటను ఆహారము ముఖ్యము ... ఆయాసము ... నలకు జ్వరము నుండికలుగు అపదను గురించి శాస్త్రజ్ఞుకొన్నివిషయములను వెల్లడించినారు ఉష్ణముహెచ్చుట, భరింపరాని తలనొప్పి, ప్రారంభమునకొంచెముచలిజేసి తరువాతదేహముపణకునట్లుచేయుట, ఇవే జ్వరలక్షణములు. దీనికికారణము జ్వరపువిషమునరస్నాయువులలో అతివేగముగా ప్రవహించి సకలావయవములను దుర్బలముగాజేయును

కడుపు బలహీనముగానుండుటచే సాధారణ ఆహారమే జీర్ణమగుటకు కష్టముగానున్నప్పుడు, అలసిన అవయవములకు తిరిగిబలముచేకూర్చు టెట్లు అనునదికొన్నప్రశంసపాత్రిస్సచాలకాలముఉపయోగించబడి, ఇదితగినట్టైన ఆహారమనియు, జీర్ణశక్తికి ఏలాటిహానికలుగజేయదనియు, సత్తువనిచ్చుననియు రుజావుపరుపబడినది. తేర్గడకాలము తగ్గించును. ఈదేశమందలి పెద్దఆస్పత్రులలో జ్వరబాధితులకు ఈఆహారము ఇచ్చుఏర్పాటుచేసినారు.

—

వేప్రిన్

సాటిలేనిమందు తిరుగుడులేని మందు

గజ్జి, దురదను, తామరను అన్ని చర్మవ్యాధులకు

నరుకులకు, తేలుకాటుకు

అమోఘంగా, అద్భుతంగా పనిచేస్తుంది.

పెద్దసీసా — 7 అణాలు

చిన్నసీసా — 4 అణాలు.

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,

చిక్ పేట్, బెంగుళూరుసిటీ.

ఏజంట్లు:-పి. వెంకటస్వామి అండ్ సన్సు,

ఇంపీరియల్ పోస్టాఫీసుయెదుట, హైదరాబాదు-దక్కను

లక్ష్మీసోర్సు. శికింద్రాబాదు రైల్వేస్టేషను ఎదుట, శికింద్రాబాదు.

Life Assurance is the only means whereby one can, by easy periodical payments, provide with certainty, an amount one considers sufficient to ensure FINANCIAL INDEPENDENCE for oneself in one's old age and/or for one's dependents.

Every Year thousands of discerning persons lay the Fonudation Stone of ECONOMIC INDEPENDENCE for themselves in their old age and/or for their dependents after them by insuring their lives with

"The Oriental"

the strongest and most popular Indian Life Assurance Company.

DO NOT DELAY

Take out an "ORIENTAL" Policy Today.

Write for Particulars to

D.D. Mehata Esq., Acting Branch Secretary Oriental Life Office, Maharashtra Girl's Educatio. Society Buildings, Laxmi Road, POONA CITY	N. C. Varma Esq., M. A Inspector 923, Gulbag Abid Road Hyderabad Dn.

Other cash collecting arrangements in the Dominions—
Secunderabad & Nanded—Imperial Bank of India.
Warangal, Aurangabad, Jalna Central Bank of India. Ltd.,

"ORIENTAL"

Govt. Security Life Assurance Co., Ltd

Established :-1874 Head Office·Bombay.
Manager—H EDWIN JONES F., A., A. I. A

చందూలాల్ టి.పారిఖ్

కింగ్సువే శికిందాబాదు

ఇంపీరియల్ కెమికల్ యిండస్ట్రీస్

[యిండియా] లిమిటెడ్

యొక్క-రంగులకు. కెమికల్సుకు ముఖ్యమగు ఏజంట్లు

సప్లైచేయబడు కేంద్రములు	సప్లైచేయబడు సరుకులు	
బుర్హాన్ పూర్ (సావదా)	ఆసిడ్	రంగులు
మాలెగాం	బేసిక్	,,
ఔరంగాబాదు	డైరెక్టు	,,
జాల్నా, బీడ్	సల్ఫర్	,,
పశ్చిమ: నాందేడ్	ఇండిగో	,,
నిజామాబాదు, గుల్బర్గా	నాఫ్ట	,,
వరంగల్, నారాయణపేట రోడ్డు	బ్రాండాల్	,,
శికిందాబాదు, హైదాబాదు	సోడాలు,	ఉప్పులు మరియు ముఖ్యమైన రసాయన పదార్థములు [కెమికల్సు]
కొత్తపల్లి		

యివేగాక, లూబ్రికేటింగ్ నూనెలు, నైసుమిల్లుసామానులు. యితర మిల్లుసామానులు,అన్నిరకముల బెల్టులు మోటారుసామానులు, రస్టన్ యింజన్లు, నీటిపంపులు దొరకును.

25 అక్టోబరు 1940 శుక్రవారము నుండి

ప్రారంభము

జీవనజ్యోతి



ఇందర్ టాకీస్

శికిందాబాదు

భారతదేశంలో సంస్థానాల సమస్య

సంస్థానాలలో స్థితిగతులు రెండుశతాబ్దములు వెనుకబడియున్నవి

ప్రపంచంలో జరుగుచున్న గొప్పమార్పులను సంస్థానాధీశులు నిరోధింప యత్నించుచో సంస్థానాలే అంతరించుననుపండిత నెహ్రూగారివ్యాసము

ప్రపంచమునందు జరుగుచున్న గొప్పమార్పులను వివరించి, భారతసంస్థానాల భవిష్యత్తును గురించి పండితజవహరలాలు నెహ్రూగారు స్టేట్సుపీపులు పత్రికకువ్రాసిన వ్యాసం ఈదిగువప్రకటింపబడినది:

"దేశంలో సజమైనవిషమస్థితిప్రారంభమయితే దానితోపాటు అన్నివిషమమైన సమస్యలు కూడా పయికివస్తాయి. రాజకీయశరీరంలోపల జరుగుతూవున్న వివాదాలను అక్రమాలనుమూసిపెడుతూవున్న ముసుగును విప్లవం చింపిపారేసి వాటినన్నిటిని బట్టబయలుచేస్తుంది. ఇప్పు డుఇండియాలోను ప్రపంచంలోనుకూడా విషమస్థితియేర్పడింది. యూరపులో అతిభయంకరమైన యుద్ధం జరుగుతూవుంది. అది యితరఖండాలనకూడా వ్యాపించేలాగు కనబడుతోంది. నవనాగరికతలో అత్యధికభాగం అంతరించిపోయేవరకు యీయుద్ధం ముగిసేటట్లు తోచడంలేదు. ఇకనక్కడే చాలా భయానకంగావుంది. ఈవిషమస్థితి యుద్ధమును ముగుచేసుకుని మరిఒక అతిముఖ్యమైన మిక్కిలి గొప్పసమస్యకూడావుంది ఇప్పుడు ప్రపంచమందంతటా ప్రబలతమమైన పరివర్తనం జరుగుతూవుంది. నూరేళ్ళనుంచి యూరపుఅమెరికాఖండాలను పూర్తిగా వశపరచుకొని వాటిద్వారా యితరదేశాలనుకూడా ఆక్రమించుకొనివున్న రాజకీయ ఆర్థికనిర్మాణం యిప్పుడు కూలిపోతూవుంది. ఈ నిర్మాణం యిప్పుడు పూర్తిగాస్తంభించింది. ప్రస్తుత కాలసమస్యలతో దీనికిప్పుడేమీ సంబంధంలేదు. దీనివల్ల ప్రజలకు పనిగాని రక్షణగాని లభించదు. కావట్టి యిది యిట్లుపైనివుండడానికి వీల్లేదు యీయుపుఖండవాసులు కోరకుండానే యీ యుద్ధంవల్ల యిదివరకే అఖండములో చాలామార్పు కలిగింది. పాతపద్ధతి అంతరించిపోయింది.

ఇటుపైని రాజకీయాలలోను సాంఘికాలలో ఫాసిస్టుసిద్ధాంతాలకు ఆధిక్యతకలుగుతుందా? లేక సోషలిస్టు సిద్ధాంతాలకు ఆధిక్యతకలుగుతుందా? సామ్రాజ్యవాదులు ఫాసిస్టులుగావడం మిక్కిలి సులభమే. అరీతిగా వీరుతమవెనుకటి అధికారములను నిలుపుకోగలుగుతారు. కాని ప్రజాసత్తాక వాదానికి ఇదిప్రబలశత్రువు సోషలిస్టుసిద్ధాంతానికి ఆధిక్యతలభిస్తే ప్రజాసత్తాకం స్థిరంగావుంటుంది కాని సామ్రాజ్యవాదమున్నా పూర్తిగా అంతరించిపోవాలి.

ఫ్రాన్సుదేశంలో యిప్పటికీ ప్రజలందరు ప్రజాప్రభుత్వ వాదులుగానేవున్నారుగాని నాయకులు క్షణికంలో ఫాసిస్టులుగా మారిపోయారు. బ్రిటనుదేశం యీయుద్ధంలో వోడిపోకపోయినప్పటికి ఆదేశంలో సామ్రాజ్యవాదుల పలుకుబడియింకా చాలహెచ్చుగానేవుందిగనక బ్రిటనుకూడా ఫాసిస్టుదేశంగా మారిపోవడానికి అవకాశాలు చాలాహెచ్చుగానేవున్నాయి ఇప్పుడు బ్రిటనుకు గొప్పకష్టదశ కలిగినప్పటికి ఇండియాకు స్వరాజ్యం యియ్యడానికి యిప్పుడుకూడా బ్రిటిషునాయకు లంగీకరించకపోవడమే దీనికినిదర్శనం.

ఇకముపైని యూరపులోను అమెరికాలోను యేదియేలాగుజరిగినా, ప్రభుత్వముయొక్క ఆకారము స్వభావముమారినాకూడా రాజకీయ ఆర్థిక నిర్మాణం పూర్తిగా మారిపోకతప్పదు, వస్తునిర్మాణం, విభజనం, ఎగుమతీ, మొదలైన అన్నిశాఖలున్నూ ప్రభుత్వంయొక్క పరిశీలనక్రింద నేవుంటాయి. యుద్ధం ప్రారంభమైనప్పటినుంచిన్ని యివన్నీ ప్రభుత్వపరిశీలనక్రింద నేవున్నాయి.

ప్రపంచంలో యిటువంటిగొప్పమార్పు జరుగుతూవుంటే ఇది ఇండియాలో మాత్రం జరుగకుండావుందా? ఇండియాలోకూడజరిగితే యీ మార్పు ఇండియాలోని సంస్థానాలలోకూడా జరిగేతీరుతుంది. ఈసంస్థానాలపరిపాలన ౧౭ వ శతాబ్దంలో యేలావుండేదో యిప్పుడుకూడా అలాగేవుంది. సంస్థానాధిపతులు ౧౭ వ శతాబ్దం నుండి రావాలంటే వారికది చాలాకష్టముగానేవుంటుంది. కాలస్థితినిబట్టి నడక వాయువేగంలాగు జరగాలిసిందేగాని తాబేలునడకలాగ జరగడానికి వీల్లేదుగనుక సంస్థానాధిపతులుకూడా వక్కసారిగా పెద్దగంతువేయవలసిందే వారుదీనిని తప్పించుకోవడానికదారిలేదు.

బ్రిటిషు సామ్రాజ్యం సంస్థానాధిపతులనుయిప్పటివరకు కాపాడుతూవుంది. ఎందువల్ల ఈసామ్రాజ్యం చీలిపోతుందేమూఅని వారుచాలాభయపడుతున్నారు ఇదిచీలిపోగానే దేశంలో యితరప్రాంతాలనుకూడా తమసంస్థానాలలో కలుపుకోవాలని పెద్దపెద్దసంస్థానాల అధిపతులున్నూ దివానులున్నూ కలలుకంటున్నారు

ఆటువంటిపరిస్థితులలో మనదేశంలో చాలా గందరగోళంజరగకమానదు పెద్ద సంస్థానాలవారు దీనిలో హెచ్చుగాపాలుగొంటారు కాని చివరకు ఇండియాలో సంస్థానాలేకూడా ఉండవనిచరిత్రవల్లను యిప్పుడు జరుగుతూవున్న సంగతులవల్లను మనం తెలుసుకోగలుగుతున్నాము సంస్థానాలపద్ధతిపాతకాలంనాటిది నవీనపరిస్థితులకిది పూర్తిగావిరుద్ధమైనది. రాజకీయసాంఘిక విజ్ఞానంకలవారందరు దీనిని పూర్తిగానిరసిస్తున్నారు, ఇదికేవలం అసంగతం. అదిఅంతరించిపోకతప్పదు కానఅంతరించిపోవడానికి ముందుగా ప్రజలవిశాలాకష్టాలను కలిగించేలాగే కనబడుతోంది. సంస్థానాలపద్ధతిలో ఫాసిస్టుపద్ధతిలో వున్న ముగుసు లేవీ లేవుగాని దానిలోవున్న గుణాలన్నీ దీనిలోపూర్తిగావున్నాయి. సంస్థానాలపద్ధతిక్రమంగా సంపూర్ణమైన ఫాసిస్టుపద్ధతికింద మారిపోతుంది. దేశంలోవున్న ఫాసిస్టులందరు దీనిలో చేరుతారు.

భారతసంస్థానాల సమస్యను వీలైనంతవరకు సంస్థానాలవారి సహకారంతో శాంతంగా పరిష్కరించవలెననే మేము ముఖ్యంగా కోరుతున్నాము. సంస్థానాలలోకూడా సంపూర్ణబాధ్యతాయుతప్రభుత్వం యేర్పడవలెనని మేము తెలియజేశాము. సంస్థానాలఅధికారాలు మాసలహాను తృణీకరించడమేకాకుండా ప్రజలను మరింత హెచ్చుగా బాధపెట్టడానికికూడా పూనుకున్నారు. ప్రజలకు చిన్నచిన్న హక్కులనుకూడా యియ్యడంలేదు. వీరీలాగు ప్రపంచంలోజరుగుతూవున్న గొప్పమార్పునకు లెక్కచేయకుండావుండగలరుగాని ఆమార్పులుజరుగకుండా నిరోధించగలరా! అందువల్లఆమార్పు మరింతఆకస్మికంగాను మరింతప్రబలంగాను పిడుగులాగవచ్చి వీరిమీదపడుతుంది.

ప్రజలకు వ్యక్తిస్వాతంత్ర్యంవుండితీరాలి బాధ్యతాయుతప్రభుత్వం యేర్పడకతప్పదు. వీరిని మనంకోరకుండా వుండడం మామూలుపరిస్థితులలోకూడా అపరాధమే ఇటువంటివిప్లవసమయంలో యిదిమహాపరాధమే అవుతుంది. చిన్నచిన్న సదుపాయాలవల్ల యేమీలాభంలేదు వీటికోసం మనజన్మహక్కుల మనంవదులుకోగూడదు.

ఇండియాలో త్వరలోనే గొప్పసంఘర్షణజరిగేలాగ కనబడుతోంది. సత్యాగ్రహోద్యమంకి ఎక్కువకాలం బ్రిటిషుయిండియాలో ప్రారంభమైనట్లయితే అదిసంస్థానాలలోకూడా వ్యాపించవచ్చు. కాని వేరువేరుసంస్థానాలలో స్థితిగతులు వేరువేరుగావున్నాయి గనక అన్నిసంస్థానాలప్రజలున్నూ వక్కటేవిధానాన్నే అవలంబించడానికవీల్లేదు గనక ఆయాపరిస్థితులనుబట్టి ఆయాసంస్థానాలప్రజలే తమకర్తవ్యమును నిర్ణయించుకోవాలి. బ్రిటిషుఇండియాలో సత్యాగ్రహమయినంతనే ప్రతిసంస్థానములోను కూడా ప్రజలు దానిని ప్రారంభించనక్కరలేదు కాని బ్రిటిషుయిండియాలోను సంస్థానాలలోను ప్రజలందరుకూడా విప్లవకరమైనమార్పులలో యిప్పుడు తమకు పాల్గొనవలసివుంది. ఇందుకు ప్రజలందరు సంసిద్ధులుగావుండాలి. ఉత్తరువుకాగానే స్థిరంగా ధైర్యంతో పని ప్రారంభించవలెను.

(ఆంధ్రపత్రికనుండి అనువాదం)

ఆంధ్రజిల్లాలు-నైజాంకు మార్పు

మదరాసు ప్రభుత్వాని కేమీ తెలియదు

శ్రీ గు. సుబ్బారావుగారికి మదరాసు ప్రభుత్వ కార్యదర్శి ప్రత్యుత్తరం

బెజవాడ, అక్టోబరు ౧

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ కార్యదర్శి గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారు క్రింది ఆంధ్రజిల్లాలను నైజాం ప్రభుత్వమునకు ఇచ్చువిషయమై వుత్తరమువ్రాయగా ౨౭-౯-౪౦ తేదీన మదరాసు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి టీ. ఆస్టినుగారు ఈ క్రిందివుత్తర్వును పంపిరి.

చెన్నరాజధానినుండి హైదరాబాదు సంస్థానమునకు జిల్లాలు మార్చువిషయమై ౨౨-౯-౪౦ తేదీన ఆంధ్రరాష్ట్రహిందూమహాసభ కార్యదర్శి వ్రాసియున్నాడు. ఈరాజధానిలో ఏభాగముకాని హైదరాబాదు సంస్థానమునకు ఇచ్చే ఆలోచన ఏమియు చెన్నపురిప్రభుత్వమువారికి లేదనియు వారికి తెలియదనియు శ్రీవారికి తెలియచేయవలసినదని అర్డరు పంపిరి.

* * *

మద్రాసు, అక్టోబరు ౨

ఈవిషయమున ప్రభుత్వమువారికనేక పిటీషనులువచ్చినట్లును, అవిషయమై ప్రభుత్వమువారి కేమియు తెలియనట్లు, నైజాంనుంచి అట్టికోరికవచ్చేయెడల, గానిని ఇండియాప్రభుత్వమునకు తెలియజేయబడుననియు యిచట విచారించగాతెలిసినది!

—ఆంధ్రపత్రిక.

సర్ బన్సీలాలు పాఠశాల

హైదరాబాదు అజూరు ౧

హైద్రాబాదునగరములో దసరాపండుగనాడు రాజాపన్నాలాలు గారు తమతండ్రి జ్ఞాపకార్థమై రాజా బన్సీలాలుపిటీస్మారక బాలికా విద్యాలయమును స్థాపించుచున్నారు. అందు మిడిలుతరగతివరకు హిందీలో విద్యచెప్పించబడును విద్యాప్రణాళిక అరుణోభ్యా పరగణాలోనిదిగా నుండును, స్వస్కృతముకాని ఉర్దూకాని బాలికలు ఐచ్ఛికభాషగా నేర్చుకొనవచ్చును. మొదటిసంవత్సరం ఉచితంగా చదువుచెప్పబడును. తర్వాత కొద్దిగాజీతము పిల్లలవద్ద తీసుకోబడును. వివరాలు తేలుచోప్రకటింతము.

చలిజ్వరాలు

హైదరాబాదు, అజూరు ౧

హైద్రాబాదునగరములో మెహరునెలలో ౧౩౯ మంది మలేరియాతో చికిత్సపొందిరి, పూర్వం ఇదేనెలలో ౩౨౪౨ మంది చికిత్సపొందియుండిరి, దీనివలన మలేరియాజ్వరాలు ఎంతతగ్గిపోయినవో తెలియగలదు. దోమలవృద్ధి అరియ్యే స్థలాలన్నిటిలోను మందు తుంపరపట్టబడినది. (స్త్రీ)మూసీనదిలో నీరుఆగిన స్థలాలన్నింటను నీరుఆగకుండా చేయబడినవి.

౩౯౦ ఇండ్లవారు తమయిండ్లలోనికి మందుచల్లుటకు రానీయకపోయిరి.

లాలాగూడ వర్కుషాపులో పనిచేయువారల స్థితి

కొంతమంది లాలాగూడ వర్కుషాపులో పనిచేయువారికి శెలవిపోవిసంగతులు చెప్పి అపోహ కలిగించుచున్నారని నాకు తెలియుచున్నది. నిజమైనవిషయమేమనగా వర్కుషాపులో పనిచేయు ప్రతినిధిగావారికిన్నీ గల అన్యాయములను అప్పీలుద్వారా లోకోసూపరింటెండెంటు గారికి విన్నవించుకొనిరి.

ఈ అప్పీలులోవారికేమికావలెనో స్పష్టముగా తెలియనందున లోకోసూపరింటెండెంటుగారిచే ఏర్పరుపబడిన వర్కుషాపుకమిటీసభకు హాజరగుటకుగాను లేబరుఆఫీసరుగారికి ఆజ్ఞయిచ్చియుంటిని. ఈమీటింగు ౨౪ ౧౯ సోమవారం జరిగియుండెను.

ఆసభలో తీసుకొనిరాబడిన ముఖ్యమైనవిషయములన్నియు విచారింపబడెను. ఈరయిల్వేలో కొంతనేర్పరితనముగా పనిచేయువారికిన్ని, పూర్తినేర్పరితనముగా పనిచేయువారికిన్ని ఇచ్చెడి జీతములు ఇతరస్టేటురయిల్వేలలో క్రొత్తగానిర్మింపబడిన జీతములకంటె అనుకూలముగా ఉన్నదనియు, నేర్పరితనములేనికొంతమంది చిన్నపనితనమువారి జీతములవిషయమై జనరల్ మేనేజరుగారు విచారింపగలరని కమిటీవారికి తెలియచేయబడెను. ఇదియుగాక కమిటీవారు శలవువిషయముగురించిన్నీ ఆహారపదార్థముల హెచ్చుధరల సంబంధమైన అల్లవెన్సులవిషయముగురించిన్నీ స్పష్టముగా తెలియపరచబడిరి.

ఈరయిల్వేలో పనివారలు ఇతరస్టేటురయిల్వేలో పనిచేయువారు పూర్తిజీతముమీదపొందెడి శలవు హక్కులన్నియు పొందుచున్నారనియు యీరయిల్వేలో మెడికల్ సర్టిఫికెటుపై సగము జీతముమీద ఇచ్చేశలవుచాలాఅనుకూలముగా వున్నదనియు కమిటీవారికి తెలియజేయబడినది.

నిజానికి, ప్రతిమనిషిన్ని శనివారముదొరకే సగమురోజు ఆదివారముదొరకే పూర్తిరోజుసెలవుతోడు మూడుసంవత్సరముల సర్వీసుకు పయిబడిన వారికితక్కువలో పూర్తిజీతముమీద ౨౫ రోజులు జీతములేకుండా ౧౫ రోజులున్ను ఎక్కువలో ౩౫ రోజులుపూర్తిజీతముమీదను, ౧౫ రోజులుజీతములేకుండాను హక్కుగలిగియున్నారు.

ఆహారపదార్థముల ధరలు పెరుగుటచే అడగబడు అల్లవెన్సువిషయమేమిటంటే గవర్నమెంటువారు కోర్టుఆఫ్ ఎంక్వయిరీద్వారా విచారించుచున్నారు.

మీరుగనుక పనినుండి మానివేసిన కాలమునకుజీతముదొరకదనియు నిజముగాఅట్లుమానిన నేను చిన్నగ్రేడ్లవిషయమైచేయుపని అభివృద్ధికి భంగముకలగగలదనియు హెచ్చరించుచున్నాను. మీరుగనుక పనిమానినారంటె యుద్ధసంబంధమైనేనుచేయుపనులకన్నియు భంగముకలుగగలదు, మరియుఎవరికైతె పనికల్పింపబడుచున్నదో వారలకు నష్టముకలుగగలదని చెప్పుచున్నాను.

సికింద్రాబాదు, ౨౫ వ సెప్టెంబరు ౧౯౪౦.

ఇ. డబ్ల్యియు. స్లాటరు,
జనరల్ మేనేజరు.

సత్యప్రకటన చేయరెందుకు?

హైదరాబాదు అక్టోబరు ౧

కొన్నిదినాలక్రిందట, రహబరెదక్కనులో ఒకఘోషప్రకటింపబడెను. అదేమన రాజాశ్యామరాజబహద్దరుగారు తమసంస్థానంలో ఏరిపేరి ముసల్మానులను నౌకరీనుండితొలగించినారనిన్ని వారు కూటికిపేదలైమలమలమాడుచున్నారనిన్నీ ఉపవాసవ్రతాలు చేయుచున్నారనిన్ని లబలబకొట్టుకొనిరి. రాజాగారి సంస్థానమునుండి దానికి జవాబు ముషీరులో ప్రకటింపబడినది. రహబరువారింకను ప్రకటించలేదు.

రాజాగారి సంస్థానంవారి జవాబేమనగా సంస్థానంలో క్రొత్తమార్పులు చేసినారనిన్ని నౌకరికి తగనిముసలివారికి న్యాయపద్ధతి ప్రకారం పెన్షనిచ్చి పంపివేసినారనిన్నీ కొందరిని ఇతరశాఖలలోనికి మార్పుగా వారుదాని నొప్పుకోలేదనిన్నీ అట్టివారికికూడా ప్రతిఫలమిచ్చిపంపివేసినారనిన్ని, ఈప్రకారంచేయుట కేవలము ముసల్మానులకేకాక హిందూ సిక్కులకున్ను జరిగినదనిన్నీ ఇట్టివార్తలను పత్రికలు ప్రకటించుటకుముందు నిజానిజములు విచారించుకొని ప్రకటించవలెననిన్నీ జవాబిచ్చినారు.

శాలిబండ దసరా ఊరేగింపులు

హైదరాబాదు దక్కన్, అక్టోబరు ౨

దశరాపండుగనాడు ఊరేగింపులుచేయువారు కత్తులు కటారులుపట్టుకొని పోగూడదని ప్రభుత్వమువారు ఆజ్ఞాపించినారు హైదరాబాదు శాలిబండవారు పూర్వాచారంరీతిగా కత్తులతో ఊరేగింపు చేయవలసియుండెను. ఇప్పటినిషేధాజ్ఞనుబట్టి వారు అధిక్షేపసూచకముగా ఊరేగింపునే మానుకొన్నారు.

కిషన్‌గంజ్ ఊరేగింపు

హైదరాబాదు, అక్టోబరు ౨

హైదరాబాదు కిషన్‌గంజినుండి ప్రతివత్సరం ఆర్యసమాజంవారును ఇతరహిందువులును కత్తులతో దసరాఊరేగింపుచేయుచుండిరి. ఈయేడు కత్తులుపట్టకుండా ప్రభుత్వాజ్ఞఅయినందున ధర్మశాస్త్రప్రకారం ఈ దసరామహోత్సవంలో ఆయుధపూజ ఆయుధములుపట్టుట ప్రధానంకావ అట్టిది జరుగనేరనప్పుడు ఊరేగింపుచేయుటకు వీలులేదని వారున్ను మానుకన్నారు.

నాందేడు ఘోరాలు

నాందేడులో నిర్బంధాలు

నాందేడులో ఇటవలజరిగినలూటీలు,ఖూనీలు, డాకాలసందర్భములో పోలీసువారునమ్మదగిన హిందువకీలు హైకోర్టును ఖూనీచేయయత్నించినందుకును, డాకాచేసినందుకును నిర్బంధించిరి. వకీలు జిల్లాకోర్టులో రూపాయి జమానతుపై విడుదలపొందెను. మరలఅతన్ని డాకాచేసినావనిపట్టిరి. మిరలవిడుదలపొందెను.

అదేవిధంగా శేఖుచాంద్ అను వేపారిని నిర్బంధించిరి. రెండుమారులు పోలీసులు నిర్బంధించగా రెండుమారులున్నూ కోర్టులోజమానతుపై విడుదలగాంచెను.

...

ఇంతవరకు సుమారు ౩౦ మందిని పట్టుకొన్నారు. వీరంతాఇంచుమించుకూలీలు జట్కాలుతోలేవారు. వీరిపక్షానమున్సిఫువద్ద పోలీసువారిపై షికాయతుచేయుచు విజ్ఞప్తియియ్యబడెను. పోలీసువారు తమరిని కష్టపెట్టుచున్నారని మొరపెట్టిరి. మున్సిఫుగారు అంతయువిని ఇదివట్టిఅబద్ధపుమొరలని కొట్టివేసెను. హిందువులలో నష్టపడినవారిచేత నిందితుల గుర్తింపచేయుటకై నిందితుల పరేడ్ చేయించుకాలములో మున్సిఫున్ను నిందితులవకీలును హాజరుగా వుండవలెనని జిల్లాజడ్జిగారు ఆజ్ఞాపించిరి. ఆదేవిధంగా హాజరుండిరి. నిందితులుగుర్తింపబడిరి.

నిందితులకు ఇకంతానచ్చలేదు. అందుచేతవారిపక్షాన వారిబంధువర్గంవారును అభిమానులును "పోలీసువారు మమ్ముపెట్టగాని కష్టాలుపెట్టుచున్నారయ్యా" అని పైకోర్టుకు తంతీలు కొట్టుకున్నారు.

... ...

నాందేడుఘోరాలసందర్భంలో ఒక ఖాన్సారును పట్టుకొనియుండిరి. వానియింటిలో వారు లూటీచేసినవస్తువులను పరిశోధించుటకుపోగా వాడు సమయంచూచి కత్తితో పొడుచుకొనినాడు. వాడు ౧ అక్టోబర్ నాడు పొడుచుకున్నాడు ౨ అక్టోబర్ నాడు చనిపోయినాడు.

పురపాలక సంఘాధ్యక్షుడు

హైదరాబాదు స్థాయియొక్క అధ్యక్షులైన నవాబ్ మెహిదీనవాజ్ జంగుబహద్దరుగారి స్థానములో రాజా ధర్మకరణ్ బహద్దరు గారు యేర్పాటయినారు.

కమేటీకి ఈసంవత్సరము ౧౫లక్షల రూపాయలు రూపాయిలు. అప్పుడుండే లోటుని అంచనావేసినారు.

పత్రికకు అనుమతిలేదు

హైదరాబాదు అక్టోబరు ౨

భాస్కరరావు కేస్కరు బి.ఏ.,ఎల్.ఎల్.బి గారు ఒకవారపత్రికను నడుపుటకై నిజాంప్రభుత్వంవారిని సెలవడిగిరి. ప్రభుత్వంవారు అంతా విచారణ. కొన్నిమాసాలసాటుచేసి తుదకు "మీకుపత్రికనడుపుటకు సెలవియ్యడంలేదు అనిచెప్పుటకు మాకుచాలా విచారం కలుగుతూ ఉంది" అని సెలవిచ్చినారు.

సర్కారీకచ్చేరీలకు పత్రికలు

హైదరాబాదు అక్టోబరు ౨

ప్రభుత్వమువారు సర్కారీకచ్చేరీలకు గాను ఈక్రిందిపత్రికలలో ఏమాడింటినైనా తెప్పించుకోవచ్చునని పసందుచేసినారు:

౧. ముషీరెదక్కన్ ౨. సహీఫా ౩. రహబరెదక్కన్ ౪. పయాం ౫. సుబేదక్కన్ ౬. నిజాంగజెట్ ౭ సత్తు

స్పెషల్ ఆఫీసరు

హైదరాబాదు, అక్టోబరు ౨

సర్ఫెఖాసులో స్పెషలుఆఫీసరుగా నియమింపబడిన రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు నిన్న ౧ టవతేదినుండి ఉద్యోగమును వదలుచున్నారు.

రంజాన్‌కచ్చేరీలు

హైదరాబాదు అక్టోబరు ౨

ఈ రంజాన్ నెలలో కచ్చేరీలు పాఠశాలలు అన్నియు ప్రొద్దున ౯ గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకే పనిచేయుచుండును.

లేడీహైదరీ స్మారక నిధి

విజ్ఞప్తి

హైదరాబాదు(దక్కన్)అక్టోబరు ౧

గౌరవనీయులును, ప్రజాహితకార్యతత్పరయునగు శ్రీలేడీ హైదరీగారి మరణమున కన్నిదిశలను సంతాపము వ్యక్తమైనది.

శ్రీ లేడీహైదరీ స్వచ్ఛందముగ ౩౫ ఏండ్లు ఈరాజ్యప్రజలకు ప్రత్యేకముగ బీదలకు కావించిన సర్వతోముఖ ప్రజాసేవకు ప్రశంసచిహ్నముగ అమెస్మృతియు, ఆమె సత్కార్యములును చిరస్మరణీయములైయుండునట్లు ఉచితమగు స్మారకనిధి నొకదానిని నెలకొల్పుట అవసరమనిపించినది.

అందుచేతను, స్త్రీలయొడలను శిశువులయెడలను శ్రీ లేడీహైదరీగారు ప్రత్యేకముగచూపిన సేవాపారాయణత్వమును దృష్టియందిడుకొని స్త్రీశిశువులకుపయోగించు రెండు ప్రజాహితసంస్థలు నిర్మింపవలెనని నిశ్చయింపబడినది. హుసేనీఆలంలో ఒక శిశుసంరక్షణాలయమును, ఖైరతాబాదలో ఒకసూతికాగృహమును, చాలఅవసరమైయుండుటచే వానిని నిర్మించుటకు నిశ్చితమైనది. దీనికి ప్రాథమికవ్యయము రు.౫౦,౦౦౦ అగునని అంచనావేయబడినది. ఈ క్రిందిసంతకములుచేసిన మేముఒక కమిటీగాఏర్పడి లేడీహైదరీ స్మారకనిధినొకదానినినెలకొల్పినాము. ఒక స్త్రీల ఉపసంఘముకూడ ఇందుకై స్థాపింపబడినది. మేము ఈనిధికై సనమకూడ పెట్టదలచినాము.

మా యీకార్యమునందుతోడ్పడి, ఈ రెండుసంస్థలను త్వరితకాలములో నిర్మించుటయందు సాయపడుదురని మేము కీ॥శే॥ లేడీ హైదరీగారి మిత్రులకును పౌరులకును విజ్ఞాపనమొనర్చుచున్నాము. ఇతరదేశములలో ప్రజాసేవాదీక్షయిట్టి ప్రజాహితసంస్థలకన్నిటికి పునాదివేసినది. లేడీహైదరీ స్మారకనిధి ఆమెయందలిగౌరవమును వెలిపుచ్చుటకేకాక, ఒక పౌరధర్మమును నిర్వహించుటయందును ఉచితమగు మార్గమగునని మాఆశయము.

విరాళములు ఇంపీరియలు బ్యాంకులోగాని, నీక మిటీసభ్యునకుగాని, అతనిద్వారాగాని, గౌరవకార్యదర్శియు కోశాధిపతియునగు మౌల్వీరియాఖతుల్లాఖానుగారికి (పైనాన్సుఆఫీసు) గాని ఇవ్వగోరదము. సెంట్రలుబ్యాంకుయొక్క స్థానికశాఖలను, రఘునాథమల్లుబ్యాంకునందుకూడ విరాళముల నివ్వవచ్చును. స్థానికపత్రికలద్వారా విరాళదాతలపేరులు ప్రకటించబడును.

శ్రీలేడీ హైదరీ స్మారకనిధి కేంద్రసంఘసభ్యులు సంతకముచేసినప్రముఖులు.

రాజాధర్మకరణ్, బేగమ్ మహదీయార్జంగ్, నవాబు కమాల్‌యార్జంగు బహదూర్, లేడీటాస్కరు, రాజాపన్నాలాల్‌పేటు బేగం కమాలుయార్జంగు, ఖాన్ బహదూరు అహమదుఅలాఉద్దీన్, రాణీ అంబాబాయి రాయరాన్, ఎమ్. లియాఖతుల్లా గారు, మిసెస్ క్రాఫర్డ్, రాజాబహదూరువెంకటరామరెడ్డి, మిసెస్‌స్లాటర్ నవాబు జైన్‌యార్జంగు బహదూర్, మిసెస్ నంది, నవాబు అవయాబజంగు బహదూర్, మిసెస్ రుస్తుంజీ ఫరుదూన్‌జీ, కె.ఎం. అన్సారీగారు, మిస్. జె. విస్నెల్, డి. డి. ఇటాలియాగారు, బేగం ఆ...నుఖాన్, నవాబు మెహదీనవాజజంగు, మిస్ ఎ ఇ ఎమ్. పోపు, నవాబు అక్బరుయార్జంగుబహదూరు, దివాన్ బహదూరు అరవమూడు అయ్యంగారు, డాక్టరు హైదరీ అలీఖాన్, మిసెస్ ఫజలుమొహమ్మదుఖాన్, నవాబు ... బహదూరు, నాగేశ్వరావు గారు, మిస్ లీలామణినాయుడు, మీర్ అక్బరు అలీఖాన్, సి. బి. తారపోరవాలాగారు శ్రీపతిరావుగారు, నారాయణ భవనారావు.

ఆసఫియారాజ్య వస్తుప్రదర్శనము

హైదరాబాదు (దక్కన్) అక్టోబరు ౧౦

గతసంవత్సరంవలెనే యీసంవత్సరంకూడా హైద్రాబాదునగరం బాగెఆమాలో మూడువారాలపాటు అఖిలసంస్థాన వస్తుప్రదర్శనం జరుగును. ౧౯౪౦ యిస్ఫందార్ నెలలో ఇదిజరుగును. ఇట్లుచేయుటకై హు. ఎ. హె. నిజాం ప్రభుప్రభువారు గతవత్సరమే ఫర్మాను అనుగ్రహించియుండిరి. వ్యవసాయపరిశ్రమాభివృద్ధి కవసరమగువస్తువులన్నియు ప్రదర్శింపబడును. జిల్లాలఅధికారులు తమతమకార్యస్థానములలోని పరిశ్రమలను సాంపరిశ్రామికులను ఈప్రదర్శనములో పాల్గొనునట్లు చేయగలరు.

బాల్యవివాహ నిషేధ శాసనము (శారదాబిల్లు) యేల కేవలసివచ్చినది?

౧ బాల్యవివాహములవల్ల మనపవిత్ర వైదిక సిద్ధాంతమైన, బ్రహ్మచర్య ప్రతిపాలనము పాడగుచున్నది. యీకారణముచేత, విద్య నభ్యసించుటకు, సకలవేదశాస్త్రముల నేర్చుటకు, శరీరమును బలిష్ఠము గావించుటకు, అవకాశము లేకుండపోవుచున్నది.

౨. శరీరము బలవంతము కావలసిన, లేత ప్రాయముననే గర్భాదానములగుటవల్ల శరీరపాకముగువీర్యము, వ్యయమగుటవల్ల, బాలబాలికల దేహపటుత్వముసశించి, బలహీనులై, ఉత్సాహములేక, యేకార్యముసాధించుటకును శక్తిచాలక పురుషార్థహీనులగుచున్నారు.

౩ యీకారణముచేత, తన సహాయము తాను చేసికొనలేకపోవడమే గాక. దేశసేవ, మతసేవ, సంఘసేవచేయ, శక్తి, సామర్థ్యము అభిమానములేనివారగుచున్నారు.

౪. ౧౦౦సం॥లు బ్రతుకవలసినవారు సగమున ౨౫సం॥లకే చనిపోవుచున్నారు.

౫ స్త్రీల గర్భాశయము ౧౬సం॥లకు గాని శక్తివంతము కాదు. బాల్యవివాహములవల్ల, అంతకుముందే స్త్రీలు గర్భిణులగుటచే, పిల్లులకు, చీమలకు, తుదకు తుమ్మెలకుభయపడునంతటి మర్త్యలసంతానము కలుగుచున్నది. శిశుమరణములు, మాతృమరణములు. యితరదేశములకంటె మిక్కిలి హెచ్చిపోవుచున్నవి.

౬. పనితనముననే పెండ్లియగుటచే బాలబాలికలకు చదువులేక, మూఢవిశ్వాసములకు, దురాచారములకు గురియగుచు ఆయురారోగ్యాభివృద్ధిదాయకములగు సదాచారములకు దూరులగుచున్నారు.

౭ మనకు సనాతనులు, ఆదర్శులనగు, సతీసావిత్రీ. దమయంతీ. రుక్మిణీ, మొదలగు కేవపతివ్రతల చరిత్రలు తిలకించినను. స్త్రీలకు పరిపూర్ణ యౌవనమునకల్గి, తనకునచ్చినభర్తను పెండ్లియాడు స్వయంవర సంప్రాప్తమైనతరువాతనే వివాహములు జరిగినటుల తెలియుచున్నది. దీనివల్ల పురుషుల కెన్నిసంవత్సరములకు పెండ్లిచేయవలెనో సులభముగా గ్రహించవచ్చును.

౮ బాల్యవివాహములు తలిదండ్రుల యిష్టముపైననే జరుగుచుండుటచేత, ౫౦ సంవత్సరముగా నున్న ముసలివారికిచ్చి పెండ్లిచేయడము, బాలికలు జీవితసౌఖ్య మనుభవింపలేకపోవడము, తోడి పడుచుల దంపతుల భార్యలసౌఖ్యముజూచి తలిదండ్రుల యీదుష్టకృత్యము లకు వారిపై దుమ్మెత్తిపోయడము, ముసలిమొగుడు మరణానంతరము నిండు యౌవనము ధరించలేక. యిరుగుపొరుగువారితోను, కులస్థుల, కులము కానివారితోనూ వ్యభిచరించడమో. లేదా వారితో లేచిపోవడమో సంభవించుచున్నది. అనేకులు భ్రూణహత్య, శిశుహత్య మహా పాతకముల కొడిగట్టవలసి వచ్చుచున్నది.

౯ యీ దుష్టకార్యములనుండి తప్పించుటకు ప్రవర్ధ్యవివాహములు చేయవలసి వచ్చుచున్నది.

౧౦ కన్యావిక్రయము—(కటికవారికి. గొర్రెల నమ్ముకొన్నట్లు, కన్నబిడ్డలను యెట్టి అయోగ్యునికో అమ్ముకొనుట, వరవిక్రయములు—(అనగా వరదక్షిణలుపుచ్చుకొని. కొడుకును—కోడలికి అమ్ముకొనుట) యగు దురాచారములు— అవినీతి, ప్రబలిపోవుచున్నది. యెన్నియో కుటుంబములు యీ దుర్వ్యయములు భరించ శకపోవుట, తలిదండ్రుల యీదుర్భరకష్టములజూచి సహించలేక, యెందరో బాలికలు ఆత్మహత్యలు గావించుకొనుట జరుగుచున్నవి.

౧౧ యిన్ని అనర్థకములు బాల్యవివాహముల వల్ల కలవనియు. శారదాబిల్లు బాల్యవివాహనిషేధావసరము చేయవలవివచ్చుచున్నది.

౧౨ సనాతనులమని చెప్పుకొనువారు శ్లోకములకు, వేదమంత్రార్థములకు విపరీతార్థములు చెప్పుదమేకాని యెక్కడా, బాల్యవివాహమునకు శాస్త్రాధారములేదు.

౧౩ మధ్యకాలములో, పెండ్లికాని, యౌవన స్త్రీలను లేవతీసుకొనిపోవడమువల్ల ఆపద్ధర్మముగా—అష్టావర్షాద్భవేత్ గౌరీ" యను శ్లోకమును కల్పించి శాస్త్రములో చేర్చినారు అంతేకాని సనాతనముమంచి రజస్వలానంతర వివాహములే ఆచారముగానుండేను మనఅసలుసనాతనమునుంచి. రజస్వలానంతర వివాహములే ఆచారముగా నుండెనని మన అసలుసనాతనుల చరిత్రలవల్ల తెలియుచున్నది.

౧౪ మానవులు ౨౫సం॥లు బ్రహ్మచర్య మవలంభించవలెనని వేదము శాస్త్రములు వైద్యగ్రంథాలు పేర్కొనిచెప్పుచుండుటచే, ౨౫సం॥లలోపల పురుషుడు—౧౬సం. లోపలి స్త్రీకిని పెండ్లికి అవకాశము లేదుకనుక వివాహములు శాస్త్రసమ్మతము కాజాలవు.

౧౫ కాలపరిస్థితి ననుసరించి. ఒక్క—వివాహములేకాదు, యెన్నియో ఆచారములు మనఅసలు సనాతనులుమార్చినారు అందుఒకటి, సహగమనము—అనగా మరణించిన మగనిచితి (కొష్టము)లో—బ్రతికియున్న భార్యనుకాల్చివేయడము రెండవది ద్వాదశ ఔరసపుత్రులఅంగీకారము నియోగాదిపద్ధతులు యిట్టివింకనుయెన్నియోకలవు. ఆచారములు పద్ధతులు మనుష్యుల సౌఖ్యముకొరకు మతాభివృద్ధికొరకేర్పడినవనియు, కాలానుగుణ్యముగా, మార్చుకొవచ్చునను సదుద్దేశ్యముతో దురాచారములను దనుమాడి, సదాచారమును సావకాశమొసగుచువచ్చినారు కానిమనవలె మూర్ఖపుపట్టుబట్టి వ్యర్థముగా కాలప్రవాహమునకెదురీదితల పెట్టలేదు

౧౬ బ్రిటిషుయిండియాలోను, మనహైద్రాబాదుశాసనసభలోను (బాబేహుకుమతు) శారదాబిల్లు మరియు బాల్యవివాహ నిషేధశాసనము ప్రవేశపెట్టినవారు గొప్పవిద్వాంసులు, అనుభవజ్ఞులు దేశమతములయందు నిజమైనప్రేమగలవారు, స్వార్థరహితులు శాస్త్రపరిచయములోకానుభవముకలవారు గనుకనే పైనవ్రాయబడిన అనర్థకములనుచూచి భరించలేకనే శాసనము (ఖానూన్) ప్రవేశపెట్టినారు.

౧౭ సవిత్రమైనయిట్టిబిల్లును పనిగొట్టవలెనని సనాతనులమనుకొనువారు కొందరు పూరూరు పల్లెపల్లెతిరిగి, యేమేమోమాయోపాయములుచేస్తూ అమాయకులచే సంతకములుచేయించుకొనుచు వ్రేలిముద్రలు తీసుకొనిచున్నారని పత్రికాముఖమున తెలిసికొనుచున్నాము.

ఆకుల రాజయ్యాగుప్త,
తిరుమలగిరి బజారు.

ఇరువురు క్రొత్త ఉద్యోగాలు

హైదరాబాదు, అజూరు ౫

హైద్రాబాదు ప్రభుత్వమువారు రాష్ట్రానికి వచ్చే అతిథులను పెద్దమనుష్యులను సర్కారీ అతిథులుగా సర్కారీబంగ్లాలలోనుంచి మోటారులలో త్రిప్పి వారిభోజనాది సర్వసౌకర్యాలేర్పాటుచేసియుండిన దందరికిని తెలియును. ఇప్పుడు వచ్చే అతిథులను రైలుస్టేషనులనుపోయి స్వాగతించి వారికిప్రొద్దుపుచ్చి వారిని ఆదేవనిగా ౨౪ గంటలు విచారించుకొంటూ ఉండేదానికి ఇద్దరుఅధికారులను ప్రత్యేకముగా ఏర్పాటుచేశినారు వారుఅబ్దులజీజ్ గారు, ముజఫర్ సుల్తాను గారు అనేవారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 ౦/౦ డిఫెన్సు బాండ్లు కొనువారికై
సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీం.

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3౦/౦ డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడిన రేటుప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు తాముబాండ్లుకోరిన మొత్తములో ప్రతి ౧౦ కి 5 వంతు ముందుగా చెల్లింపవలయును రు. 100 లకు అంతకుపైనగాని దరఖాస్తులు తీసికొనబడును

(3) తరువాత బాండ్లమొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలయును. మొదటి మూడు నెలలవరకు ప్రతినెల 5 గాని ఆ లెక్కకు—వగాని చెల్లింపవలయును, మిగతమొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్నవారి సౌకర్యాను సారముచెల్లింపవలయును.

(4) బాండు విలువనుపూర్తిచేయుటకై చెల్లింపడిన కిస్తుమొత్తములపై బ్యాంకువారు నూటికి 2 1/2 వంతున వడ్డియిచ్చెదరు.

(5) పూర్తిమొత్తముచెల్లించిన తరువాత బాండ్లుయివ్వబడును.

(6) బాండుమొత్తముపూర్తిగా చెల్లించినతరువాత ప్రతి౧౦౦కి 2 1/2 వడ్డిఆగిపోయి, బాండు యివ్వబడినతేదినుండి సరియైనవడ్డి చెల్లింపబడును.

(7) బాండుయొక్క పూర్తిమొత్తమును చెల్లించకముందే అమ్మదలచినయెడల బ్యాంకువారు దానిని మార్కెటురేటుప్రకారము ఏమియుకమీషన్ లేకుండచేయిచ్చి దానిపైయింకా చెల్లించవలసినసైకమును పట్టుకొని మిగతసైకము నిత్తురు.

హైదరాబాదు-దక్కన్ 28—8—40 } కె. జె. వికాజీ, మేనేజరు

నూతన రకములబట్టలు కావలెనా? రండి!
ధర భేదమున్నచో వాపసు తీసుకొనబడును
కైలాస వెంకన్నగారి శంకరయ్య
కింగ్స్ వే,సికింద్రాబాదు.

SAHARA ONLY GENUINE WITH THIS TRADE MARK CHEAP MADE IN U.S.A.
SAHARA CHEAP
5 అణాలకు 10

వసంత కుసుమాకరము

బంగారు, వెండి, నంగము, ముత్యములు. పగడములు. మున్నగువాని భస్మములు, కస్తూరి, కేసరి మరియు అనేక పుష్పములరసములందు భావనలివ్వబడినది.

గుణములు— ఈరసముమధుమేహము (Diabetes Milletus) అక్లీ అన్యప్రమేహములందు మంచిగుణమిచ్చును. మూత్రముపలుమార్లు వచ్చుటను ఆపును. పుష్టికొఱకు పాలు, తేనె, వెన్న లేక మీగడతో; మధుమేహమందు ఉసిరికాయ నీరుతోగాని, మామిడి లేక అల్లనేరడికాయ నిరుతోకాని, న్యగ్రోధాది కషాయముతోగాని దినమునకు ౧లేక ౨ గోలీలు సేవింపదగును. ౧౪ గోలీలుగల డబ్బివెల 3-7-0

Head office D. A. V. college Pharmacy, Lahore
హకీం జయరాందాస్ వైద్యరాజ్
బ్రాంచి: దయానంద ఆయుర్వేదిక్ కాలేజి ఫార్మసి
కోఠీ బస్తుస్టాండు, హైదరాబాదు-దక్కన్

తగ్గింపుధరలు! తగ్గింపుధరలు!!

స్వచ్ఛమైన ఖాదీయని పూచీ

దేశ పరిశ్రమలను అభివృద్ధికితెచ్చి దేశీయులు సౌభాగ్యవంతమైన పవిత్ర జీవనము గడుపుటకు వీలగునట్లు పరిశుద్ధమైన ఖాదీ తయారుచేయించినాము.

ఇదివరలో పండుగసందర్భములలో మేము మాగిరాకులకు యిచ్చుచున్న కమీషనులను ఆపివేసి దానికిబదులు ఖాదీధరలు తగ్గించినాము.

క్రొత్తరకముల కోటు, షర్టింగ్, బట్టలు, చీరెలు, దోతులు, ఉత్తరీయములు దొరకును.

భాగ్యనగర ఖాది వస్త్రాలయము
సుల్తాన్‌బజారు, హైదరాబాదు-క్కన్.

అందరూ ఈరోజునుండే
పుచ్చుకొనుట ప్రారంభించండి.

ట్రేడ్ మార్కు
జాండు
ద్రాక్షాసవ
దేహమునకు మొదడునకు
ఉత్సాహమును గలిగించు
రుచ్యమైన ఔషధము.

జాండు ఫార్మా వర్క్సు లిమిటెడ్-బొంబాయి
నిజాం ఏజంట్లు:
మెసర్సు, డి. జె. పారెఖ్ అండుకో—శికింద్రాబాదు.

పుసిరిక లేహ్యము, చవనప్రాశావలేహ్యము, గులకందు, గులాబు శర్బతులు

శిలాప్రవంగము

(Silapravanga)

అన్నివిధములైన భస్మములు, రసాయనములు, మాత్రలు, చూర్ణములు, అనవారిష్టములుకలిగి అందరిచే ఆదరించబడిన కంపెనీ.

శ్రీధూతపాపేశ్వరపెన్వేల్ (లిమిటెడ్)

నోటు—ఒకేసారి తీసుకొనదలచినవారు మాఏజన్సీతీసుకొనదలచినవారు నేటేఉత్తరములోకలుసుకొనవచ్చును.

హెడ్డాఫీసు:—హరిపంత్ పెన్ లేకర్ దవాఖానా
194 సుల్తాన్‌బజారు, మార్కెట్టుసమీపమున, హైదరాబాదు-దక్కన్.
బ్రాంచీలు —గుజరాత్ జనరల్‌స్టోర్, జామ్మాముసీదుయెదుట, శికింద్రాబాదు.

మకరధ్వజ రసాయనము

గోపాలకృష్ణునివలెక్రీడాశక్తినిగలిగించును

...సమేతులకు నిత్యభోగి బాలకుమారులకు... క్రియ ...లకు ...శాస్త్రోక్తముగ ప్రతిదినము తృప్తి ...కామ్యాగ్ని మనుభవించుటకు పెట్టినది పేరు. 26 సంవత్సరములనుంచి జగత్ప్రఖ్యాతి గాంచిన మా కీర్తి ... 3 రోజులలో ... గ్యారంటీగల 40 దినములకు 2 మందులు, ఖరీదు 15-0-0 వి, పి,ఖర్చు 0-12-0 ...

డాక్టర్ రత్నం అండ్ సన్సు మెడికల్‌హాల్ 252 బి. మలకపేట, హైద్రాబాదు

ఖమ్మంమెట్టులో మహాత్ముని ౭౨వ జన్మ దినోత్సవాలు

(విలేఖరి) ఖమ్మంమెట్టు. అజూరు ౨ అక్టోబరు ౨వ తేదిఉదయము పురజనులు అత్యుత్సాహముతో ప్రభాతభేరీలను గావించిరి. సాయంత్రం దేశోద్ధారక హరిజనపాఠశాలయందు మహాత్ముని చిత్రపటబహిర్గత మొనర్పు మహాత్మునిజీవితమును పలువురువివరీకరించిరి. ముఖ్యముగా వకీలు కిషన్ రావు గారు "ప్రతిసమర్థుడును ఒక్కొక్కసారి జనవిద్యార్థిని విధిగాపోషించుటఆవశ్యక"మని హెచ్చరించిరి. ఆయితరాజు శ్రీ కంటిరామారావుగారు సమాశేశమునకు అధ్యక్షతవహించిరి.

అక్టోబరు౩-౪ తేదీలయందు యథావిధిగా ప్రభాతభేరీలుజరిగినవి. హరిజనవిద్యార్థులకు పోటీ పందెపుఆటల ఏర్పాటుచేయబడినవి

విద్యార్థిసంఘ విజ్ఞాననిలయ, ఆంధ్రగ్రంథాలయము, ఆర్యసమాజగ్రంథాలయములందు మహాత్మునిచిత్రపట బహిర్గత మొనర్పబడెను.

౫వ తేదీ విజయదశమియగుటచే పురజనులందరును హరిజనవాడలో నున్న జమ్మిబండవద్దకు వచ్చు ఏర్పాటులు ఉండుటచేతను దేశోద్ధారక హరిజన ద్వితీయ సంవత్సర ప్రారంభదినమగుటచేతను పాఠశాలవిద్యార్థులకు బహుమానముల నొసంగు ఏర్పాట్లుచేయబడెను.

కాలమాన పరిస్థితి

ఖమ్మం-మధిరతాలూకాలలో చాలాగ్రామములలో ఉత్తరకార్తియందు వర్షాభావముచే రబీవిత్తనములింతవరకు వేయలేదు. వేసినవిత్తనములుపడుమచాలకటి మొక్కలెత్తవాయెను. దుక్కియందు మిక్కుటమగు పెల్లలుండుటచే మొక్కలను మిడతలుతొలిచివేయుచున్నవి. వేరుశనగకాయ భూమినుండితీయుసమయమున వర్షములేదయ్యో! పైచెట్టు ఎండగాలివలన తూలిపోవుచున్నది. కర్షకులుపిపాలతో, డబ్బాలతోనీళ్లుచల్లి పలువిధముల పాటుబడుచున్నారు. కాని లాభముకనుపించుటలేదు. కేవలము పెట్టుబడి కూలిపోవునేమోయని భయమగుచున్నది. గ్రామాధికారులు, గిర్దావరులు, లేనిపోని వ్రాతలువ్రాయక దయచేసి కర్షకుల యథార్థ క్లిష్టపరిస్థితులను ప్రభుత్వమునకు తగు సహాయార్థమై సకాలమునకు నివేదింతురని నమ్ముచున్నాము.

—

నాందేడు అల్లరులు

హైదరాబాదు, అజూరు ౩

నాందేడులో ఫతేమహమ్మదు అనుఖాక్సారు ఆత్మహత్యచేసుకొని చనిపోయెను. అందుపై ముసల్మానులు పోలీసువారిపై తమఆక్షేపణలు తెలుపుచు గడబిడలు చేయుచున్నారు. ౧౪౪ దఫా నాందేడులో జారీచేయబడినది. అయ్యంగారుగారు అక్కడనేయున్నారు ఇప్పుడు హోమమెంబరుగారున్ను అక్కడికి వెళ్లినారు. జిల్లా మొహతెమీముగారైన యస్. యమ్. రెడ్డిగారిపై ముసల్మానులు అసమ్మతి తెలుపుచున్నారలిన్ని అందుచేతవారిని పోలీసుశాఖనుండిమార్చి రైల్వేఉద్యోగుల పెద్దగా పంపుచున్నారని నాందేడులో తీవ్రమైన వదంతులున్నవి. ఇత్తెహాదువారు చాలా అందోళనచేయుచున్నారు. నాందేడు ముసల్మానులందరిని నిందితులనుగా పోలీసువారు చేసినారని నిందలుమోపుచున్నారు మహానాయకులైన బహద్దురయార్జంగుగారు ప్రధానమంత్రిగారినికలిసినారు మరియు న్యాయశాఖామంత్రిగారితో ఒకటిన్నరగంటసేపు ముచ్చటించినారు

—

హరిజన సేవకసంఘము

హైదరాబాదు (దక్కను) అజూరు 3

హైద్రాబాదులో హ సంఘము పని చేయుచున్నది. దానిఅధ్యక్షులు రాజా బహద్దురు వేంకటరామారెడ్డిగారు. హైందవనాయకులు రాజా పన్నాలాల్ గారు ఏటేట ౫౦౦ రూపాయిలవిరాళ మిచ్చుచున్నారు ఈసంవత్సరము ౨ అక్టోబరునాడు శ్రీరాజా పన్నాలాల్ గారు ౫౦౦ రూపాయిలు అనుగ్రహించినారు. మరియు సైస. ఆ సర్ అక్బర్ హైదరీగారు గతసంవత్సరం ౫౦౦ రూ. విరాళము ఈ సంఘమునకిచ్చియుండిరి. ఈయేడుకూడా అదేవిధంగా ౫౦౦ రూ॥ అనుగ్రహించినారు.

—

హర్కారేకు జమానతు లేదు

హైదరాబాదు (దక్కను) అజూరు ౨

నాగపూరునివాసులగు హర్కారే గారిపై రాజద్రోహ విచారణజరుగుచున్నది. అతడు జమానతుపై తనను విడుదలచేయవలెనని కోరెను. అది నిరాకరింపబడెను. అనిరాకరణపై విమర్శించవలెనని హైకోర్టులో విజ్ఞప్తి పెట్టెను అచ్చటకూడా అతనివిజ్ఞప్తి నిరాకరింపబడెను.

—

జండా వందనము

—

హైదరాబాదు (దక్కను) అజూరు ౯ హిందూస్థాన్ సేవకసంఘము వారు ... పంచమినాడు వివేకవర్ధనీలో ... యోగమూర్త్యంలో ... వందనోత్సవం గావించిరి.

—

మరణము

హైదరాబాదు (దక్కను) అజూరు ౯ పూర్వం "ముల్కీ-ఇండస్ట్రీస్" అను మాసపత్రికను సికంద్రాబాదునుండి నడుపుచుండిన, సీ. హెచ్. రాజారావుగారుమరణించిరి.

—

సంవత్సరము చందా
...
బ్రిటిషుయిండియాలో
సంవత్సరం చందా
రూ-४-० కల్దారు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

"The only Popular Paper That reaches the masses In the Dominions"

Best Medium for Advertisement

Volume 15 | Hyderabad-Dn. | Monday 14 October 1940 | Number 45

ఇండో చైనాలో జపాను సేనల ఆక్రమణము

త్రిమూర్తుల సంధిని గురించి జపాను వివరణము

అక్టోబరు ౧౦ వ తేదినుండి ౧౧ వ తేదివరకు వచ్చిన జపానువ్యవహారపు వార్తలలో జపాను ప్రధాన మంత్రియు, విదేశాంగమంత్రియు ఇటీవల జపాను జర్మనీ, ఇటలీలతో గావించుకొనిన ఒడంబడికనుగూర్చి తెలిపిన అభిప్రాయములు గలవు. ప్రధానమంత్రియగు కొనోయిగారు అక్టోబరు ౧౦ వ తేదినాడు పత్రికలప్రతినిధులతో మాట్లాడుచు జపాను త్రిమూర్తుల ఒడంబడికలో చేరినను, కొరతమాత్రమేనంత అమెరికా సంయుక్త రాష్ట్రముతో కలహము పెట్టుకొనదలచుట లేదని నొక్కి చెప్పిరి. కానిఅందుకు అమెరికాకూడ ... మానందు జపానుయొక్క స్థితిని అదరణతో చూచుట అవసరమని చెప్పిరి. త్రిమూర్తులఒడంబడికచే రష్యాకెట్టిబాధలేదనుపరతు వివరించుచు కొనోయిగారు కమ్యూనిజంవ్యాప్తి నిరోధమునకై చేసికొన్న ఒడంబడికలో సిద్ధాంతములను తగ్గించుకొనేదిలేదుగాని, జపానురష్యాలకు సంఘర్షణ కలిగించేటి కారణాలను తగ్గింప దలచితిమనిరి.

జపానువిదేశాంగ మంత్రి మాత్సుఓకాగారు అక్టోబరు ౧౧ వ తేదినాడు జపానుదేశములోని అన్ని రాష్ట్రముల గవర్నరులసభలో ఉపన్యసించుచు త్రిమూర్తులఒడంబడికపై జపానుసంతకము పెట్టుటవల్ల జపాను యూరపుఖండయుద్ధములో జోక్యముకలిగించుకొనవలెనను అర్థము రాదనిరి. అమెరికా బ్రిటనుకు చేయుచున్న సహాయము నానాటికి వృద్ధిపొందుచుండుటవలన, యుద్ధము పసిఫిక్కు సముద్ర ప్రాంతమునకును, హిందూ మహాసముద్రప్రాంతమునకును, దక్షిణ సముద్ర ప్రాంతమునకును వ్యాపించునను భయముండుటవల్ల, ఆత్మరక్షణార్థమై సదరుఒడంబడిక గావించుకొనబడినది. యూరపుఖండపు యుద్ధములో గాని, చైనాజపానులయుద్ధములో గాని ఇంతవరకు యుద్ధములోదిగియుండని మరేరాజ్యముగాని దిగినచో ప్రపంచపుతీరుమారు ...

[illegible]

రుమేనియాలో బ్రిటనులను వేధించుట

[illegible]

దేశద్రోహులపై చర్యలు

[illegible]

రుమేనియా హంగరీల సంఘర్షణ

[illegible]

రుమేనియాకు జర్మను సేనలు

[illegible]

నాందేడు ఘోరాలను గూర్చి హాలిన్సుగారి విచారణ

నాందేడులో కొందరుముసల్మానులను పోలీసువారు అరెస్టుచేసిన సందర్భములో గడబిడలుచేసిరి. "మేమందరమున్ను అరెస్టుఅవుతాము" అని గుంపుల గుంపులుగా వచ్చుటకు సిద్ధమైరి. ఈ గడబిడలఫలితంగా హాలిన్సుగారు నాందేడు వెళ్ళిరి. అచ్చటి ముస్లిం నాయకులనుపిలిచి వారితో రెండుగంటలు ముచ్చటించిరి, వారురెండు విషయాలనుకోరిరి ౧ పోలీసు మొహతమీం అగు యస్ యమ్. రెడ్డిగారిని మార్చివేయవలెను పోలీసుఅమీనును మార్చివేయవలెను ౨ ఫతేమహమ్మదుఅనువాడు ఆత్మహత్య చేసుకొన్న విషయం బాగా విచారణచేయవలెను. ఈరెండు షరతులను హాలిన్సుగారు ఒప్పుకొనిరట. అందుపై నాయకులు ప్రతిమసీదులోను ముసల్మానులను జమచేసి మీరుగుంపులుగా అరెస్టుకావలసిన పనిలేదని ప్రకటనచేసిరట.

ఖాదీ—వకీళ్ల ప్రోత్సాహము

హైదరాబాదు (దక్కన్), అక్టోబరు
అక్బరలీఖాన్ సిరాజుల్ హసన్ తిర్మిజీ, కాశీనాథరావు. అంతా. జనార్దనరావు మున్నగువారు వకీల్లు ముఖ్యంగా ఖాదీ ప్రదర్శనములో పాల్గొనవలెనని పత్రికాప్రకటనము కావించియున్నారు.

కవితాగోష్ఠి

హైదరాబాదు (దక్కన్), అక్టోబరు
గతవారం రెడ్డివిద్యార్థిగృహములో శ్రీ శాఖూరి వెంకటేశ్వరరావుగారున్ను, శ్రీ మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారున్ను తాము రచించిన పద్యాలను శ్రావ్యముగా గానముచేసి సభ్యులకువినిపించిరి. హాలంతయు ప్రేక్షకులచే క్రిక్కిరిసియుండెను. బుచ్చి సుందరరామశాస్త్రిగారి హాస్యరసయుక్తమైన పద్యాలు సభ్యులను మహదానందములో ముంచివేసెను. శ్రీకురుగంటి సీతారామయ్యగారు అధ్యక్షతవహించిరి. వారు ఉభయకవులపాండిత్యమును సభ్యులకు కావించి ఇది తిరుపతివేంకటకవులసారస్వతయుగమని తెలిపిరి. ఉభయకవులు డాక్టరు పీ.వీ.రమణయ్యగారి అతిథులై యుండిరి.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn. Editor- S. Prathapa Reddy B. A. B. L